# నినాదం

తెలంగాణ ప్రాంతీయం

నిఖార్సైన జర్నలిజం

మంగళవారం
17 మార్చి 2026


# అర్హులైన జర్నలిస్టులకు వెంటనే ఇళ్ల స్థలాలు ఇవ్వాలి

## ప్రెస్ క్లబ్ వేదికగా జర్నలిస్టుల రిలే దీక్షలు

**ఖమ్మం ప్రతినిధి , మార్చి 16: (నినాదం )**

జర్నలిస్టులకు ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు వెంటనే ఇళ్ల స్థలాలు కేటాయించాలని డిమాండ్ చేస్తూ ఖమ్మం జర్నలిస్టులు రిలే నిరాహార దీక్షలను ప్రారంభించారు. సోమవారం ఖమ్మం ప్రెస్ క్లబ్‌లో ఉదయం 10 గంటలకు ప్రారంభమైన ఈ దీక్షలు సాయంత్రం 5 గంటల వరకు కొనసాగాయి. మంగళవారం ఉదయం 10 గంటలకు తిరిగి రిలే నిరాహార దీక్షలు కొనసాగుతా యని జర్నలిస్టులు తెలిపారు.ఈ సందర్భంగా జర్నలిస్టులు కొరకొప్పుల రాంబాబు, టీఎస్ చక్రవర్తి మాట్లాడుతూ ఖమ్మం జర్నలిస్టులకు కేటాయించిన 23.02 ఎకరాల భూమిని సొసైటీ లో సభ్యత్వం కలిగిన 320 మంది జర్నలిస్టులకు 200 గజాల చొప్పున వెంటనే అప్పగించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జర్నలిస్టులు ప్రజలకు, ప్రభుత్వా నికి మధ్య వారధిగా పనిచేస్తూ ప్రజా సంక్షేమానికి సేవలందిస్తు న్నారని, అలాంటి జర్నలిస్టులకు ఇళ్ల స్థలాల సమస్యను వెంటనే పరిష్క





రించాలని కోరారు.ఖమ్మం ప్రెస్ క్లబ్‌లో చేపట్టిన ఈ రిలే నిరాహార దీక్షలకు యూనియన్లకు అతీతంగా పలువురు సీనియర్ జర్నలిస్టులు, ప్రజా సంఘాల నాయకులు హాజరై సంఘీభావం ప్రకటించారు. జర్నలిస్టుల చేత లబ్ధి పొందే అన్ని రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలు, మేధావులు, ప్రజాప్రతినిధులు, ఉద్యోగ, ఉపాధ్యాయ, విద్యార్థి, కార్మిక, మహిళా సంఘాలు, స్వచ్ఛంద సేవా సంస్థలు ముందుకు వచ్చి జర్నలిస్టుల పోరాటానికి మద్దతు తెలపాలని వారు పిలుపునిచ్చారు. ఇళ్ల స్థలాల కోసం భూదాన్ భూముల విషయంలో వెలుగుమట్ల పేద ప్రజలు సాధించిన పోరాటాన్ని జర్నలిస్టులు ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు.

ఈ దీక్షలకు తెలంగాణ ఉద్యమకారుల ఫోరం జిల్లా అధ్యక్షుడు పాలకుర్తి కృష్ణ, పూలే అంబేద్కర్ యువజన సంఘం నాయకుడు దామాల సత్యనారాయణ, ఉద్యమకారుల ఆకాంక్ష వేదిక నాయకుడు బట్టు రాజేందర్ నాయక్, డెస్క్ జర్నలిస్టు కేతిరెడ్డి అచ్చిరెడ్డి తదితరులు సంఘీభావం తెలిపారు.ఈ దీక్షలో సీనియర్ జర్నలిస్టులు కట్టెకోల చిన్న నర్సయ్య, పసుపులేటి సత్యనారాయణ, అమరవరపు కోటేశ్వరరావు, ఉపేందర్, భద్రయ్య, ఉత్కంఠం శ్రీనివాస్, బండి కుమార్, సామ్రాట్ గుప్త, పులి శ్రీనివాస్, ప్రభాకర్ రెడ్డి, కూరపాటి నరేష్, రమేష్, డాక్టర్ లింగయ్య, డాక్టర్ చిన్ని, మంద వెంకటేశ్వర్లు, పెంటి వెంకటేశ్వర్లు, నవజీవన ప్రియా, బిక్షం, పాస్ట్ న్యూస్ నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



# ఢిల్లీ పార్లమెంటు వీధుల్లో యువజన కాంగ్రెస్ కార్యకర్తలు ధర్నా

## పాల్గొన్న ఖమ్మం జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు వేజండ్ల సాయి

**ఖమ్మం, మార్చి16( నినాదం):**

భారతదేశంలోని రైతుల కడుపు కొట్టే విధంగా కేంద్రంలో ఉన్న నరేంద్ర మోడీ ప్రభుత్వం అమెరికాతో కుదుర్చుకున్న చీకటి ఒప్పందాలకు వ్యతిరేకంగా ఈరోజు అఖిలభారత యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో రైతులకు మద్దతుగా, కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఢిల్లీలో జంతర్ మంతర్ వద్ద నిర్వహించిన పార్లమెంటు ముట్టడి కార్యక్రమానికి ఖమ్మం జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు వేజండ్ల సాయి కుమార్ ఆధ్వర్యంలో ఖమ్మం జిల్లా యువజన కాంగ్రెస్ కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని ప్రభుత్వానికి వ్యతిరేకంగా కదం తొక్కారు. ఈ సందర్భంగా ఖమ్మం జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు వేజండ్ల సాయికుమార్ మాట్లాడుతూ కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం గతంలో కూడా భారతదేశంలో రైతులకు వ్యతిరేకంగా పార్లమెంటులో మూడు చట్టాలు తీసుకువస్తే వాటిని వెనక్కు తీసుకునే వరకు యువజన కాంగ్రెస్ పెద్ద ఎత్తున పోరాటాలు చేసిందని అదేవిధంగా ప్రస్తుతం అమెరికాపై భారత్ ప్రభుత్వం దిగుమతి సుంకాలను ఎత్తివేసి భారత దేశంలో రైతుల వ్యవసాయ ఉత్పత్తులకు గిట్టుబాటు ధర లేకుండా చేసిందని ఈ ఒప్పందం రద్దయ్య వరకు ఎటువంటి పోరాటాల కైనా, త్యాగాలకైనా సిద్ధంగా ఉంటామని, రాబోవు రోజుల్లో ప్రభుత్వం తీవ్రమైన ఆందోళనలు ఎదుర్కోవలసి వస్తుందని సాయికుమార్ హెచ్చరించారు ఈ కార్యక్రమం లో జిల్లా వైస్ ప్రెసిడెంట్ బెజ్జం బాల గంగాధర్, డిస్ట్రిక్ట్ జనరల్ సెక్రటరీ బెల్లంకొండ శరత్, సత్తుపల్లి, పాలేరు, వైరా అసెంబ్లీ అధ్యక్షులు పసుమర్తి విశ్వనాథ్, గరిడేపల్లి కిషోర్, బానోత్ కిరణ్ కుమార్, ఐవైసీ డిస్ట్రిక్ట్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ బెల్లం సాయితేజ, మధిర, పాలేరు, ఖమ్మం అసెంబ్లీ ఉప–అధ్యక్షులు జంగం రాజేష్, అంబటి ఈశ్వర్, చల్లగొండ్ల సాయితేజ, ఖమ్మం మాజీ అసెంబ్లీ అధ్యక్షులు కొండూరి హృదయ్ కిరణ్, కొనిజర్ల మండల అధ్యక్షులు రెడ్డిబోయినా ముత్తారావు మరియు యడ్లపల్లి తరుణ్ తదితర నాయకులు పాల్గొన్నారు.

# ఖమ్మం కలెక్టరేట్ ముందు ఐఎఫ్‌టియు ధర్నా

**ఖమ్మం, మార్చి16( నినాదం):**

కేంద్ర ప్రభుత్వం తీసుకొస్తున్న 4 కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్ లను రద్దు చేయాలని దేశ వ్యాప్త ధర్నాలకు భారత కార్మిక సంఘాల సమాఖ్య (IFTU) జాతీయ కమిటీ పిలుపులో భాగంగా ఈరోజు ఐ యఫ్ టి యు ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఖమ్మంలో ప్రదర్శన మరియు కలెక్టర్ రేట్ ముందు ధర్నా నిర్వహించడం జరిగింది ధర్నా అనంతరం సంఘం జిల్లా అధ్యక్షులు షేక్ సుబహాన్ అధ్యక్షతన ధర్నాను ఉద్దేశించి సంఘం జిల్లా కార్యదర్శి ఐ వెంకన్న మాట్లాడుతూ, ఈ దేశ కార్మికులను కట్టు బానిసలుగా మార్చే 4 లేబర్ కోడ్స్ ఉన్నాయి అని,తెలంగాణ రాష్ట్రంలో అమలు చేయమని ఇప్పుడు జరుగుతున్న అసెంబ్లీ సమావేశాలలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తీర్మానం చేసి కేంద్ర ప్రభుత్వానికి పంపాలని వారు అన్నారు.లేని యెడల రాష్ట్రవ్యాప్తంగా ఇతర కార్మిక సంఘాలను కలుపుకొని పోరాటాలను ఉదృతం చేస్తామని,మిలిటెంట్ కార్యక్రమాలకు సైతం సిద్ధమైతామని,వారు ప్రభుత్వాన్ని హెచ్చరించారు. అదేవిదంగా పోస్ట్ మెట్రిక్ హాస్టల్ కార్మికులకు 13 నెలలుగా జీతాలు రాక కార్మికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అయినా కూడా అధికారులు కానీ ప్రభుత్వం కానీ పట్టించుకోకపోవడం సిగ్గుచేటని వారన్నారు,వెంటనే వారికి జీతాలు విడుదల చేయాలని వారు అన్నారు.అంగన్వాడి కార్యకర్తలను పర్మినెంట్




చేయాలని,వారికి పిఎఫ్,ఈఎస్ఐ,ఉద్యోగ భద్రత, రిటైర్మెంట్ బెనిఫిట్ లు సౌకర్యాలు కల్పించాలని వారన్నారు.సంక్షేమ బోర్డును మెరుగుపరచాలని పెండింగ్లో ఉన్న క్లైములు వెంటనే పరిష్కరించాలని వారన్నారు. ఔట్సోర్సింగ్ కాంట్రాక్ట్ ఉద్యోగస్తులకు,సక్రమంగా వేతనాలు ఇవ్వడం లేదని వారి జీవన విధానం గడపడానికి రోజురోజు దిన దిన గండంగా మారుతుందని,వెంటనే ప్రభుత్వం జోక్యం చేసుకొని ప్రతి నెల వెత్తనాలు ఇవ్వాలని వారు అన్నారు. అదేవిధంగా 4 లేబర్ కోడ్ లను రద్దు చేయాలని, 8 గంటల పని దినాన్ని కొనసాగించాలని,సంఘం పెట్టుకున్న కల్పించాలని, సమాన పనికి సమాన వేతనం తదితర కార్మిక సమస్యలపై మార్చి 23న భారత కార్మిక సంఘాల సమాఖ్య (IFTU) తెలంగాణ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో చలో హైదరాబాద్ కార్యక్రమన్ని కార్మిక వర్గం పాల్గొని జయప్రదం చేయాలని వారు అన్నారు.

ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు గౌని మోహన్ రావు,గుగులోత్ పటేల్, బోడ నాగేశ్వరరావు,మాధవ రావు శిరోమణి,పారిజాతం,లక్ష్మి మనీ, పద్మ,డీమార్ట్ రాజు,సైదారావు పోస్ట్ మెట్రిక్ హాస్టల్ కార్మికులు నాగేశ్వరరావు,శ్రీను,అశోక్,దాట్ల వీరస్వామి,దేవదాస్,రమేష్,,రవి,మధు బిబి నాంచారి,లత, విజయ,బూలి తదితరులు పాల్గొన్నారు.

# దస్తగిరిపల్లి గ్రామంలో దోమల నివారణకు ప్రత్యేక చర్యలు

**నల్లబెల్లి, మార్చి 16 (నినాదం):**

వరంగల్ జిల్లా నల్లబెల్లి మండలం దస్తగిరి పల్లి గ్రామపంచాయతీ పరిధిలో 99 రోజుల ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమంలో భాగంగా సోమవారం దోమల నివారణ చర్యలను గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో చేపట్టారు. గ్రామ సర్పంచ్ పులి రమేష్ ఆధ్వర్యంలో గ్రామంలోని పలు వీధులు, కాలనీలలో దోమల మందు పిచికారి, ఫాగింగ్ కార్యక్రమాలు నిర్వహించారు.గ్రామ ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని ఈ చర్యలు చేపట్టినట్లు గ్రామపంచాయతీ ప్రతినిధులు తెలిపారు. ఈ సందర్భంగా గ్రామంలోని ప్రధాన రహదారులు, కాలనీలు, చెత్త పేరుకు పోయే ప్రాంతాలు, కాలువల వద్ద నీరు నిల్వ ఉండే ప్రదేశాల్లో ప్రత్యేకంగా ఫాగింగ్ నిర్వహించారు. దోమల ద్వారా వ్యాప్తి చెందే డెంగ్యూ, మలేరియా వంటి వ్యాధులను నివారించేందుకు గ్రామ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, తమ ఇళ్ల పరిసరాల్లో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని గ్రామపంచాయతీ అధికారులు సూచించారు. గ్రామంలో చెత్తను ఎక్కడ పడితే అక్కడ వేయకుండా చెత్త సేకరణ కేంద్రాలకు అందించాలని, ఇంటి పరిసరాలు, కాలువలు పరిశుభ్రంగా



ఉంచుకోవాలని ప్రజలకు అవగాహన కల్పించారు. గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచడం ద్వారా దోమల సమస్యను చాలా వరకు తగ్గించవచ్చని సర్పంచ్ పులి రమేష్ తెలిపారు. ప్రజలు గ్రామపంచాయతీ చేపడుతున్న పారిశుద్ధ్య కార్యక్రమాలకుసహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి గుల్లపెల్లి శ్రవణ్, ఉప సర్పంచ్ సంధ్య రఘుపతి, వార్డ్ సభ్యులు గుంపుల రాజు, కార్తీక్, రాకేష్, మల్లమ్మ, మౌనిక, ప్రవీణ్, రాజు, గ్రామ ప్రజలు గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు. గ్రామ ప్రజల ఆరోగ్యాన్ని కాపాడేందుకు ఇలాంటి పారిశుద్ధ్య కార్యక్రమాలను నిరంతరంకొనసాగిస్తామని గ్రామపంచాయతీ ప్రతినిధులు తెలిపారు.

# ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి

## జిల్లా రెవెన్యూ అధికారిణి పద్మశ్రీ

**ఖమ్మం, మార్చి 16( నినాదం):**

ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా రెవెన్యూ అధికారిణి ఏ. పద్మశ్రీ అన్నారు.కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారిణి ప్రజల అర్జీలను స్వీకరించారు.తల్లాడ మండలం మల్లారం గ్రామ పంచాయతీ సర్పంచ్ కే. కిరణ్ కుమార్ గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రం పక్కనే ఖాళీగా ఉన్న ప్రభుత్వ బీసీ హాస్టల్ భవనంలోకి మార్చాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, డిఎంహెచ్ఓకు రాస్తూ తగుచర్యలు తీసుకోవాలని అన్నారు.రాజ్యాంగ పరిరక్షణ వేదిక నుంచి ఖమ్మం మూడవ టౌన్ ప్రాంతం గాంధీ చౌక్ లో ఉన్న ఈద్గాను మరమ్మత్తులు, గోడ నిర్మాణం చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, ఆర్డీఓకు రాస్తూ తగుచర్యలు తీసుకోవాలని అన్నారు. వైరా మండలం కోష్టాల గ్రామానికి చెందిన వార్డు సభ్యులు వి. సాంబయ్య గ్రామ సర్పంచ్ తన ఇష్టానుసారంగా నర్సరీ మొక్కలను



పెంచుతున్నారని గ్రామానికి నష్టం జరుగుతుందని నివారించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, వైరా ఎంపిడిఓ/డి.ఎల్.పి.ఓ. కు రాస్తూ విచారించి తగుచర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా అధికారులు, కలెక్టరేట్ ఏఓ కె. శ్రీనివాస రావు, తదితరులు పాల్గొన్నారు.



# పశువులకు ఉచితంగా గాలికుంటు నివారణ టీకాలు

## పశు వైద్య శాఖ అధికారి స్వరూప రాణి

**గద్వాల ప్రతినిధి మార్చి 16 (నినాదం)**

వడ్డేపల్లి పురపాలిక పరిధి శాంతి నగర్ గ్రామంలో ఉచితంగా పశువులకు గాలికూంటూ వ్యాధినివారణ టీకాల వేస్తున్నట్లు పశువైద్య అధికారిని డా. స్వరూపరాణి పేర్కొన్నారు. సోమవారం వడ్డేపల్లి మున్సిపాలిటీ కేంద్రంలో పశువులకు గాలికుంటు నివారణ టీకాల శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మాట్లాడుతూ గాలికుంటూ వ్యాధి వచ్చిన పశువుల నోటిలో,గిట్టల మధ్యలో పుండ్లు కావటం చొంగ కారటం, పశువు మేత తినకపోవటం, జ్వరం ఉండటం వంటి లక్షణాలు కనిపిస్తాయి అవి 24 గంటల్లో చితికిపోయి పొక్కులు మరియు పుండ్లుగా మారి నొప్పి వలన పశువులు మేత మరియు నీరు తీసుకోక నీరసించి చనిపోతాయని అన్నారు. కాబట్టి గాలి కుంటూ వ్యాధి రాకుండా ముందుగానే టీకాలు వేయించుకోవాలని 14/04/2026 వరకు టీకాలు వేయడం జరుగుతుందని రైతులకు వివరించారు. ఈ శిబిరంలో 54 ఆవులు, కోడెలు, ఎద్దులు, దూడ పశువులకు, మరియు 119 గేదెలు, దున్నపోతులు, దూడలకు గాలి కుంటూ వ్యాధి నివారణ టీకాలు వేయటం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో పశు వైద్య లైవ్ స్టాక్ అధికారి (వి ఎల్ ఓ ) వర ప్రసాద్, ఎల్ ఎస్ ఏ షేక్ లతీఫ్, ఓ ఎస్ లు వెంకటమ్మ, కృష్ణ, రవి పాల్గొనటం జరిగింది.



# ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో కుంజర డప్పులు వితరణ

**గుండాల, మార్చి 16 (నినాదం):**

నేతకాని కుల సంఘం మండల కమిటీకి సోమవారం గుండాల మండలంలోని ప్రముఖ వ్యాపారవేత్త ఆర్యవైశ్య సంఘం గుండాల మండలం అధ్యక్షులు మానాల వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో పది కంజర డప్పులు వితరణ చేశారు.ఈ సందర్భంగా నేతకాని సంఘం మండల అధ్యక్షులు నిత్యానందం మాట్లాడుతూ నేతకాని కుల సంఘానికి 10 డబ్బులను అందజేసినందుకు మానాల వెంకటేశ్వర్లకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మానాల ప్రణీత్ వాసవి క్లబ్ అధ్యక్షులు మానాల శ్రవణ్ కుమార్,తవిడిశెట్టి నాగరాజు, రాంబాబు, మానాల ఉపేందర్, గోలి కిరణ్ మరియు నేతకాని కుల సంఘం నాయకులు గాంధర్ల నిత్యానందం,జనగం అశోక్,మల్లయ్య,పాపయ్య,సాయిలు, రమేష్,వినయ్,రామటంకి అనిల్ కుమార్,చెన్నూరు రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# పరిశుభ్రమైన పరిసరాలు మన అందరి ఆరోగ్యానికి రక్షణ

## మున్సిపల్ చైర్ పర్సన్ సమతావెంకట్ రెడ్డి... 14వ వార్డులో ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమం

**చేవెళ్ల మార్చ్ 16 (నినాదం):-**

పరిశుభ్రమైన పరిసరాలు మన అందరి ఆరోగ్యాన్ని కాపాడుతుందని మున్సిపల్ చైర్ పర్సన్ దేవర సమతావెంకట్ రెడ్డి అన్నారు. మున్సిపల్ పరిధిలోని 14వ వార్డులో మున్సిపల్ వైస్ చైర్మన్ కాసుల రాముగాడ్, కౌన్సిలర్లు బండారి శైలజాఆగిరెడ్డి, మద్దెల శ్రీనివాస్ పర్యటించారు. కౌన్సిలర్ మద్దెల శ్రీనివాస్ ఆధ్వర్యంలో వార్డులో ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమం చేపట్టి చెత్తాచెదారం తొలగించి వార్డును శుభ్రపరిచారు. ఈ సందర్భంగా వార్డు ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మున్సిపల్ చైర్ పర్సన్ దేవర సమతావెంకట్ రెడ్డి మాట్లాడుతూ...పరిసరాల పరిశుభ్రత ఆరోగ్యకరమైన జీవితానికి ఆధారమన్నారు. చెత్తను రోడ్లపై వేయకుండా, తడి–పొడి చెత్తను వేరు చేసి చెత్త డబ్బా వేసి చెత్త బండిలో వేయాలని సూచించారు. పరిసరా ప్రాంతాల్లో నీరు నిల్వ ఉంటే దోమలు, ఈగలు చేరి డెంగ్యూ, మలేరియా వంటి సీజనల్ వ్యాధులు వస్తాయన్నారు. అనంతరం కౌన్సిలర్ మద్దెల శ్రీనివాస్ మాట్లాడుతూ... వార్డు ప్రజలు పరి



సరాలతో పాటు ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ప్రజా పాలన ముఖ్య ఉద్దేశం రోడ్ల మరమ్మతులు, డ్రైనేజీ సమస్యల పరిష్కారమేనని, ప్రజలు నిర్భయంగా తమ సమస్యలను తమ దృష్టికి తీసుకురావాలని తెలిపారు. వార్డు ప్రజల సమస్యల పరిష్కరించడమే తమ లక్ష్యమన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలను వేరుస్తానని చెప్పారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ పెంటయ్యగౌడ్, వైస్ చైర్మన్ బ్యాగరి రాములు, కౌన్సిలర్ తాళ్లపల్లి నర్సింలు, మాజీ వార్డు సభ్యులు శ్రీనివాస్, అశోక్, నాయకులు మద్దెల జంగయ్య, గజ్జెల యాదయ్య, బాలక్రిష్ణ, అధికారులు రాఘవేందర్ తదితరులు ఉన్నారు.

# మండల రెవెన్యూ అధికారికి బిజెపి అభ్యర్థులు వినతి పత్రం..!



**పాలేరు మార్చి 16( నినాదం)**

నేలకొండపల్లి మండలలో రాష్ట్ర ప్రభుత్వం నెరవేర్చని హామీలను తక్షణమే అమలు చేయాలని, అలాగే మండల రెవెన్యూ అధికారి గా మీ పరిధిలోని ప్రజా సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరుతూ బీజేపీ తరపున వినతి.రాష్ట్రంలో అధికారం లో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ప్రజలకు అనేక హామీలు ఇవ్వడం జరిగింది. కానీ వాటిలో ఏ ఒక్క హామీ కూడా ఇప్పటివరకు పూర్తిగా అమలు కాలేదు. ముఖ్యంగా యువతకు జాబ్ క్యాలెండర్, నిరుద్యోగ భృతి, వృద్ధాప్య, వితంతు మరియు దివ్యాంగులకు పెన్షన్లు, కళ్యాణ లక్ష్మి, పేదలకు గృహ నిర్మాణ పథకం, రైతులకు రైతు భరోసా, భూ సమస్యల పరిష్కారం వంటి అనేక హామీలు ఇప్పటికీ అమలు కావడం లేదు. ప్రభుత్వం మీద నమ్మకం పెట్టుకొని ఓటు వేసిన ప్రజలు ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర నిరాశ వ్యక్తం చేస్తున్నారు.నేలకొండపల్లి మండలంలో రైతులు తీవ్రమైన ఆర్థిక సమస్యలను ఎదుర్కొంటున్నారు. ప్రభుత్వ నిర్లక్ష్యంతో రైతులు ఇబ్బందులు పడుతున్నారు.. ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు రైతు భరోసా సమయానికి అందకపోవడంతో రైతులు పెట్టుబడుల కోసం అప్పులపై ఆధారపడాల్సిన పరిస్థితి ఏర్పడుతోంది. అలాగే వృద్ధాప్య, వితంతు మరియు దివ్యాంగులకు ప్రభుత్వం అందించే ఆసరా పెన్షన్లు అర్హులైన లబ్ధిదారులకు అందడంలేదు. మండలంలో దరఖాస్తులు చేసుకున్న అనేక మంది వృద్ధులు, వికలాంగులు మరియు ఒంటరి మహిళలకు ఇప్పటికీ పెన్షన్లు మంజూరు కాలేదు. అర్హులైన అభ్యర్థులందరి దరఖాస్తులను వెంటనే ఆమోదించి వారికి పెన్షన్లు అందించాలని కోరుతున్నాము.

పేదలకు ప్రభుత్వం ప్రకటించిన గృహ నిర్మాణ పథకం కింద అర్హులైన లబ్ధిదారులకు వెంటనే ఇళ్లు మంజూరు చేసే ప్రక్రియను వేగవంతం చేయాలని మనవి చేస్తున్నాము.కాంగ్రెస్ ప్రభుత్వం నిర్వహించిన భూభారతి రెవెన్యూ సదస్సుల్లో ప్రజలు దరఖాస్తులు సమర్పించినప్పటికీ వారి సమస్యలు ఇంకా పరిష్కారం కాలేదు. ఆ దరఖాస్తులను తక్షణమే పరిష్కరించి ప్రజలకు న్యాయం చేయాలని కోరుతున్నాము. గ్రామాల్లో ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ముఖ్యంగా పారిశుద్ధ్య నిర్వహణ, మౌలిక సదుపాయాలు మరియు వీధి దీపాలు వంటి ప్రాథమిక సదుపాయాలు సరైన విధంగా అందడం లేదు. ఈ సమస్యలపై వెంటనే చర్యలు తీసుకోవాలి.అలాగే నివాస, ఆదాయ మరియు కుల ధృవీకరణ పత్రాల జారీలో తీవ్ర జాప్యం జరుగుతోంది. అనేక ప్రభుత్వ పథకాలకు ఈ పత్రాలే ప్రామాణికం కావడంతో నిర్ణీత సమయంలో ధృవీకరణ పత్రాలను జారీ చేసి అర్హులు నష్టపోకుండా చూడాలి.అందువల్ల పై సమస్యలపై ప్రభుత్వం తక్షణమే స్పందించి మండల పరిధిలోని ప్రజా సమస్యలను పరిష్కరించాలని మనవి చేస్తున్నాము అని మండల బిజెపి అధ్యక్షులు పాగర్తి సుధాకర్ తెలిపారు.

# గ్రామాన్ని అన్ని రంగాలు అభివృద్ధి చేయడమే లక్ష్యం

## సర్పంచ్ బండ స్వరూప మహేందర్ గౌడ్

**చేవెళ్ల మార్చ్ 16 (నినాదం):-**

గ్రామాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేసి ఆదర్శంగా తీర్చిదిద్దడమే తమ లక్ష్యం అని సర్పంచ్ బండ స్వరూప మహేందర్ గౌడ్ పేర్కొన్నారు.. సోమవారం చేవెళ్ల నియోజకవర్గం షాబాద్ మండల పరిధిలోని నాగర్ గూడ గ్రామంలో హెచ్ఎండిఏ, నిధుల ద్వారా 20 లక్షల రూపాయలతో సిసి రోడ్ పనులకు సర్పంచ్ బండ స్వరూప మహేందర్ గౌడ్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ, గ్రామాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేసి ఆదర్శవంతంగా తీర్చిదిద్దడమే తమ లక్ష్యం అని అన్నారు. గ్రామంలో కనీస మౌలిక వసతులను కల్పిస్తూ ప్రజల అవసరాలను తెలుసుకొని వారికి సేవ సేవ చేయడానికి ముందుంటామని తెలిపారు... ప్రభుత్వం ప్రవేశ పెడుతున్న సంక్షేమ పథకాలను ప్రతి గడపగడపకు తీసుకెళ్లి అర్హులైన



ప్రతి ఒక్కరికి వర్తింప చేస్తున్నామని అన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు కేటాయింపు, చేసి, రెండవ విడతలో అర్హులైన వారిని గుర్తించి వారికి లబ్ధి చేకూరేలా చేస్తున్నమని తెలిపారు.. ప్రజలకు ఎప్పుడు అందుబాటులో ఉంటూ నిస్వార్థంగా సేవ చేయడం, మా బాధ్యత అని గుర్తు చేశారు.ప్రభుత్వం ద్వారా వచ్చే నిధులే కాకుండా పరోక్షంగా నిధులు తీసుకురావడానికి కృషి చేస్తున్నామని, గ్రామ అభి



వృద్ధిలో ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఆకాంక్షించారు.. ఈ కార్యక్రమంలోని వార్డు మెంబర్లు మైపాల్, అప్సర్,ఈదుల కృష్ణ గౌడ్, ముక్తార్ పరమేష్, గోపాల్ రెడ్డి, వడ్డే జంగయ్య, తిరుమలయ్య, గోపాల్ రెడ్డి, ఆబేద్, రావుల లింగయ్య, శ్రీనివాస్ యాదవ్, నవీన్,బండ శ్రీకాంత్ గౌడ్, బోటి గారి పవన్ కుమార్ రెడ్డి, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# నినాదం

తెలంగాణ ప్రాంతీయం — నిఖార్సైన జర్నలిజం

మంగళవారం 17 మార్చి 2026


# రైతులకు అవసరమైన విత్తనాలు, ఎరువులు అందించాలి









### జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్

**గద్వాల బ్యూరో మార్చి 16 (నినాదం)**

రైతులకు అవసరమైన విత్తనాలు,ఎరువులు కొరత లేకుండా సకాలంలో అందేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ఆదేశించారు. సోమవారం జిల్లా కేంద్రంలోని శివ శంకర్ ఆగ్రో ట్రేడర్స్ ఫర్టిలైజర్స్ షాప్ ను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రైతుల సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం వారికి పెద్దపీట వేస్తోందన్నారు. ఎరువుల స్టాక్ వివరాలను ప్రతి రోజూ బోర్డుపై స్పష్టంగా ప్రదర్శించాలని, స్టాక్ బోర్డు ప్రకారం కచ్చితంగా నిల్వలు, స్టాక్ వివరాలు రిజిస్టర్లో నమోదు చేయాలని స్టాక్ లెక్కలలో తేడా వస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఎరువుల ధరలు ప్రభుత్వ నియమాల ప్రకారం ఉండాలన్నారు. అన్ని విక్రయాలు ఈ – పాస్ యంత్రం ద్వారా జరగాలని, లైసెన్స్ లేకుండా ఎరువుల అమ్మకాలు జరగకూడదని పేర్కొన్నారు. వ్యవసాయ శాఖ అధికారులు తరచూ పెస్టిసైడ్ దుకాణాల్లో తనిఖీలు నిర్వహించి, ఎరువుల కొరత ఏర్పడకుండా చూడాలని ఆదేశించారు. అనంతరం గోనుపాడు శివారులో కలెక్టర్ పొలాలను సందర్శించి పంటల స్థితిగతులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన రైతులతో మాట్లాడారు అలాగే డిజిటల్ క్రాప్ సర్వే, ఫార్మర్ రిజిస్ట్రేషన్ పకడ్బందీగా చేపట్టాలని వ్యవసాయ శాఖ అధికారులను ఆదేశించారు.

**వైద్య సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండాలి**

అలాగే జిల్లా కేంద్రంలోని గాంధీ చౌక్ బస్తీ దవాఖానాను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా పరిశీలించారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో వైద్య సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉంటూ నాణ్యమైన వైద్య సేవలు అందించాలని సూచించారు. ఇక్కడ నిల్వచేసిన మందులు, వైద్య సామగ్రిని సెంట్రల్ డ్రగ్ స్టోర్‌కు తరలించాలని ఆదేశించారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ కార్యక్రమంలో భాగంగా ఆసుపత్రి పరిసరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆసుపత్రి లోపల, పరిసర ప్రాంతాల్లో ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉండేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఈ సందర్భంగా కలెక్టర్ సిబ్బందికి సూచించారు . ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి వీరప్ప, మండల వ్యవసాయాధికారి ప్రతాప్, వైద్య సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# మైనార్టీల అభివృద్ధి కాంగ్రెస్‌తోనే సాధ్యం

**ఆర్మూర్, మార్చి 16 (నినాదం)**



తెలంగాణ రాష్ట్రం సీఎం రేవంత్ రెడ్డి రాష్ట్రవ్యాప్తంగా మైనార్టీల అభివృద్ధికి ఎంతో కృషి చేస్తున్నారని, విడతల వారీగా అన్ని అభివృద్ధి, సంక్షేమ పథకాలు అందిస్తూ రాష్ట్ర సహకార యూనియన్ లిమిటెడ్ చైర్మన్ మానాల మోహన్ రెడ్డి అన్నారు. సోమవారం రోజున బాల్కొండ నియోజకవర్గం మండల కేంద్రమైన భీంగల్ లో తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం అందించిన ఇఫ్తార్ విందుకు ముఖ్యఅతిథిగా విచ్చేసి, మైనార్టీ సోదరులను ఉద్దేశించి ఆయన మాట్లాడారు. ముందుగా మైనార్టీ కుల పెద్దలతో, మైనార్టీ సోదరులతో కలిసి ప్రార్థన నిర్వహించారు. మైనార్టీ సోదరులతో ఇఫ్తార్ విందు గావించారు. ఈ సందర్భంగా రాష్ట్ర సహకార యూనియన్ లిమిటెడ్ చైర్మన్ మానాల మోహన్ రెడ్డి మాట్లాడుతూ, మైనార్టీ సోదరీ, సోదరలు ఎంతో పవిత్రంగా రంజాన్ మాసంలో ప్రార్థనలు చేస్తూ, దేశవ్యాప్తంగా ప్రతి ఒక్కరు చల్లగా ఉండాలని, ప్రతి ఒక్కరు ఆనందోత్సవాలతో ఉండాలని అల్లాను వేడుకుంటారని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్, కౌన్సిలర్లు, ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, మైనార్టీ కుల పెద్దలు, మైనార్టీ సోదరులు, తదితరులు,పాల్గొన్నారు.

# ముస్లిం సోదరులకు రంజాన్ తోఫా పంపిణీ

### టిఎన్ఆర్ ట్రస్ట్ సౌజన్యంతో సుజాతనగర్‌లో భారీగా కిట్ల పంపిణీ

**కొత్తగూడెం, మార్చి16(నినాదం)**



కొత్తగూడెం మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలోని సుజాతనగర్ 21, 22వ డివిజన్‌లలో ముస్లిం సోదరులకు రంజాన్ పండుగ సందర్భంగా రంజాన్ తోఫా కిట్లను ఘనంగా పంపిణీ చేశారు. తాండ్ర నారాయణ రావు (టిఎన్ఆర్) ట్రస్ట్ చైర్మన్ తాండ్ర వెంకటేశ్వరరావు సౌజన్యంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. డివిజన్ కార్పొరేటర్లు చింతలపూడి శ్రావణి, లింగం పుష్పావతి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో సుమారు లక్షా యాభై వేల రూపాయల విలువైన కిట్లను పంపిణీ చేశారు. రంజాన్ మాసంలో ఉపవాస దీక్షలు పాటించే ముస్లిం సోదరులకు ఉపయోగపడేలా ఈ కిట్లను ప్రత్యేకంగా సిద్ధం చేశారు. మొత్తం 14 రకాల ఆహార పదార్థాలతో ఈ రంజాన్ తోఫా కిట్లను తయారు చేశారు. ఇందులో కేజీ బిర్యానీ రైస్, కేజీ వైట్ రైస్, కేజీ నూనె ప్యాకెట్, కేజీ గోధుమపిండి, కేజీ సేమియా ప్యాకెట్, జీడిపప్పు, కిస్మిస్, కొబ్బరి, నెయ్యి, మసాలా దినుసులు, కేజీ పంచదార తదితర అవసరమైన వస్తువులను చేర్చారు. ఈ కిట్లను ముస్లిం కుటుంబాలకు అందజేయడంతో వారు ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ రంజాన్ పండుగ అనేది సౌభ్రాతృత్వానికి, సామరస్యానికి ప్రతీక అని తెలిపారు. పేద, మధ్యతరగతి కుటుంబాలకు ఈ కిట్లు ఉపవాసాల సమయంలో ఎంతో ఉపయోగపడతాయని చెప్పారు. సమాజంలో అన్ని మతాల ప్రజలు పరస్పర గౌరవం, ఐక్యతతో ముందుకు సాగాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు లింగం పిచ్చిరెడ్డి, సీపీఎం నాయకులు చింతలపూడి సాయి కుమార్, టిఎన్ఆర్ ట్రస్ట్ సభ్యులు తాండ్ర బుచ్చిబాబు, ఇనుగంటి రాము, నరాటి ప్రసాదు, తాండ్ర నాగబాబు, మురళి తదితరులు పాల్గొన్నారు. స్థానిక ముస్లిం సోదరులు పెద్ద సంఖ్యలో హాజరై నిర్వాహకులకు కృతజ్ఞతలు తెలిపారు.

# జిల్లాలో మక్క కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలి

### జిల్లా కలెక్టర్ కు ఎంపీ అర్వింద్ ధర్మపురి లేఖ

**నిజామాబాద్ ప్రతినిధి, మార్చి 16 (నినాదం )**

నిజామాబాద్ జిల్లాలో రైతులు పండించిన మక్క పంటకు సంబంధించి వెంటనే కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని నిజామాబాద్ జిల్లా కలెక్టర్‌కు నిజామాబాద్ ఎంపీ అర్వింద్ ధర్మపురి లేఖ రాశారు. జిల్లాలో ఈ సంవత్సరం పెద్ద ఎత్తున మక్క పంట పండిందని, అయితే ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడంలో ఆలస్యం జరుగుతోందని ఆయన పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం మక్కకు కనీస మద్దతు ధర (ఎం ఎస్ పీ ) రూ.2400 ప్రకటించినప్పటికీ, కొనుగోలు కేంద్రాలు లేకపోవడంతో రైతులు ప్రైవేట్ వ్యాపారులకు క్వింటాల్‌కు రూ.1700 నుంచి రూ.1800 వరకు తక్కువ ధరకు అమ్ముకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు.దీని వల్ల ప్రతి రైతు సగటున రూ.20,000 నుండి రూ.25,000 వరకు నష్టపోతున్నారని ఎంపీ తెలిపారు. వెంటనే కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి రైతుల నుంచి మక్కను మద్దతు ధరకు కొనుగోలు చేసేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్‌ను ఆయన కోరారు.అలాగే రైతులు ఎలాంటి ఇబ్బందులు పడకుండా అవసరమైన అన్ని ఏర్పాట్లు చేసి, మక్క కొనుగోలు ప్రక్రియను త్వరితగతిన ప్రారంభించాలని ఎంపీ అర్వింద్ ధర్మపురి సూచించారు.



# జిల్లా కోఆర్డినేటర్‌ను సన్మానించిన బీ.సీ.రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్

**ఆర్మూర్, మార్చి 16 (నినాదం)**

బాల్కొండ నియోజకవర్గం మెండోరా గ్రామం లో తెలంగాణ రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ దాసరి మూర్తిని కామారెడ్డి జిల్లా బీసీ సంక్షేమ సంఘం కోఆర్డినేటర్ పసుపు నూరి నరేందర్ సోమవారం రోజున విచ్చేసి బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ దాసరి మూర్తిని మర్యాదపూర్వకంగా కలిశారు. బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ దాసరి మూర్తి కామారెడ్డి జిల్లా కోఆర్డినేటర్ పసుపు నూరినరేందర్ ను శాలువా కప్పి సన్మానించి అభినందించారు. బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ దాసరి మూర్తి, కామారెడ్డి జిల్లా కోఆర్డినేటర్ ను సన్మానించడమే కాకుండా, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కోఆర్డినేటర్గా కామారెడ్డి జిల్లాకు చెందిన పసుపు నూరి నరేందర్ కు పదోన్నతి కల్పించినట్లు బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ దాసరి మూర్తి తెలిపారు.

# మండల రెవెన్యూ అధికారికి బిజెపి అభ్యర్థుల వినతి పత్రం!

**పాలేరు మార్చి 16( నినాదం)**



నేలకొండపల్లి మండలంలో రాష్ట్ర ప్రభుత్వం నెరవేర్చని హామీలను తక్షణమే అమలు చేయాలని, అలాగే మండల రెవెన్యూ అధికారి గా మీ పరిధిలోని ప్రజా సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరుతూ బీజేపీ తరపున వినతి.రాష్ట్రంలో అధికారం లో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ప్రజలకు అనేక హామీలు ఇవ్వడం జరిగింది. కానీ వాటిలో ఏ ఒక్క హామీ కూడా ఇప్పటివరకు పూర్తిగా అమలు కాలేదు. ముఖ్యం గా యువతకు జాబ్ క్యాలెండర్, నిరుద్యోగ భృతి, వృద్ధాప్య, వితంతు మరియు దివ్యాంగులకు పెన్షన్లు, కళ్యాణ లక్ష్మి , పేదలకు గృహ నిర్మాణ పథకం, రైతులకు రైతు భరోసా, భూ సమస్యల పరిష్కారం వంటి అనేక హామీలు ఇప్పటికీ అమలు కావడం లేదు. ప్రభుత్వం మీద నమ్మకం పెట్టుకొని ఓటు వేసిన ప్రజలు ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర నిరాశ వ్యక్తం చేస్తున్నారు. నేలకొండపల్లి మండలంలో రైతులు తీవ్రమైన ఆర్థిక సమస్యలను ఎదుర్కొంటున్నారు. ప్రభుత్వ నిర్లక్ష్యం తో రైతులు ఇబ్బందులు పడుతున్నారు.. ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు రైతు భరోసా సమయానికి అందకపోవడంతో రైతులు పెట్టుబడుల కోసం అప్పులపై ఆధారపడాల్సిన పరిస్థితి ఏర్పడుతోంది. అలాగే వృద్ధాప్య, వితంతు మరియు దివ్యాంగులకు ప్రభుత్వం అందించే ఆసరా పెన్షన్లు అర్హులైన లబ్ధిదారులకు అందడంలేదు. మండలంలో దరఖాస్తులు చేసుకున్న అనేక మంది వృద్ధులు, వికలాంగులు మరియు ఒంటరి మహిళలకు ఇప్పటికీ పెన్షన్లు మంజూరు కాలేదు. అర్హులైన అభ్యర్థులందరి దరఖాస్తులను వెంటనే ఆమోదించి వారికి పెన్షన్లు అందించాలని కోరుతున్నాము. పేదలకు ప్రభుత్వం ప్రకటించిన గృహ నిర్మాణ పథకం కింద అర్హులైన లబ్దిదారులకు వెంటనే ఇళ్లు మంజూరు చేసే ప్రక్రియను వేగవంతం చేయాలని మనవి చేస్తున్నాము.కాంగ్రెస్ ప్రభుత్వం నిర్వహించిన భూభారతి రెవెన్యూ సదస్సుల్లో ప్రజలు దరఖాస్తులు సమర్పించినప్పటికీ వారి సమస్యలు ఇంకా పరిష్కారం కాలేదు. ఆ దరఖాస్తులను తక్షణమే పరిష్కరించి ప్రజలకు న్యాయం చేయాలని కోరుతున్నాము. గ్రామాల్లో ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ముఖ్యంగా పారిశుద్ధ్య నిర్వహణ, మౌలిక సదుపాయాలు మరియు వీధి దీపాలు వంటి ప్రాథమిక సదుపాయాలు సరైన విధంగా అందడం లేదు. ఈ సమస్యలపై వెంటనే చర్యలు తీసుకోవాలి.అలాగే నివాస, ఆదాయ మరియు కుల ధృవీకరణ పత్రాల జారీలో తీవ్ర జాప్యం జరుగుతోంది. అనేక ప్రభుత్వ పథకాలకు ఈ పత్రాలే ప్రామాణికం కావడంతో నిర్ణీత సమయంలో ధృవీకరణ పత్రాలను జారీ చేసి అర్హులు నష్టపోకుండా చూడాలి.అందువల్ల పై సమస్యలపై ప్రభుత్వం తక్షణమే స్పందించి మండల పరిధిలోని ప్రజా సమస్యలను పరిష్కరించాలని మనవి చేస్తున్నాము అని మండల బిజెపి అధ్యక్షులు పాగర్తి సుధాకర్ తెలిపారు.

# విద్యారంగానికి 15% బడ్జెట్ కేటాయించాలి

### పెండింగ్ స్కాలర్షిప్ ఫిజు రీయింబర్స్‌మెంట్ విడుదల చేయాలి
### విద్యారంగం సమస్యలపై వెంటనే ప్రభుత్వం స్పందించాలి
### ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కుర్వ మహిపాల్

**చేవెళ్ల మార్చి 16 (నినాదం):**



తెలంగాణ రాష్ట్ర బడ్జెట్లో విద్యా రంగానికి 15% బడ్జెట్ ను కేటాయించి, పెండింగ్ బకాయిలను చెల్లించాలని అఖిల భారతీయ విద్యార్థి పరిషత్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కురవ మహిపాల్ మండిపడ్డారు.. సోమవారం చేవెళ్ల పట్టణ కేంద్రంలోని అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ చేవెళ్ల శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన పత్రిక విలేకరుల సమావేశంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కుర్వ మహిపాల్ మాట్లాడారు.. విద్యార్థుల సమస్యలపై ముఖ్యమైన అంశాలను ప్రస్తావిస్తూ ప్రభుత్వాన్ని తీవ్రంగా విమర్శించారు. రాబోయే మార్చి 20న ప్రారంభమయ్యే అసెంబ్లీ సమావేశాల్లో విద్యారంగానికి కనీసం 15 శాతం బడ్జెట్ కేటాయించాలని డిమాండ్ చేశారు. ఒక రాష్ట్ర అభివృద్ధి విద్యపై ఆధారపడి ఉంటుందని, విద్యను బలోపేతం చేయకుండా రాష్ట్ర అభివృద్ధి సాధ్యం కాదని అన్నారు.రాష్ట్రంలో విద్యార్థులు ఎదుర్కొంటున్న అనేక సమస్యలను ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తోందని ఆందోళన వ్యక్తం చేశారు. ముఖ్యంగా విద్యాశాఖకు ఇప్పటివరకు పూర్తిస్థాయి మంత్రి నియామకం జరగకపోవడం వల్ల విద్యారంగానికి సంబంధించిన అనేక కీలక నిర్ణయాలు ఆలస్యమవుతున్నాయని తెలిపారు. అందువల్ల వెంటనే విద్యాశాఖ మంత్రిని నియమించి విద్యారంగ సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేదంటే రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థులతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళనలు నిర్వహించాల్సి వస్తుందని హెచ్చరించారు. ఇంకా రాష్ట్ర వ్యాప్తంగా వేలాది మంది విద్యార్థులకు పెండింగ్‌లో ఉన్న స్కాలర్షిప్లు మరియు ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలు వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. స్కాలర్షిప్ మరియు ఫీజు రీయింబర్స్మెంట్ ఆలస్యం కావడం వల్ల అనేక మంది విద్యార్థులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ముఖ్యంగా పేద మరియు మధ్యతరగతి కుటుంబాలకు చెందిన విద్యార్థులు చదువు కొనసాగించడంలో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. కొన్ని సందర్భాల్లో ఫీజులు చెల్లించలేక విద్యార్థులు కళాశాలలకు హాజరు కాలేకపోతున్న పరిస్థితులు ఏర్పడుతున్నాయని, ఇది విద్యార్థుల భవిష్యత్తుకు ప్రమాదకరమని పేర్కొన్నారు. విద్య అనేది ప్రతి విద్యార్థి హక్కు అని, ఆ హక్కును రక్షించడం ప్రభుత్వ బాధ్యత అని స్పష్టం చేశారు.కాబట్టి ప్రభుత్వం తక్షణమే స్పందించి పెండింగ్‌లో ఉన్న అన్ని స్కాలర్షిప్లు మరియు ఫీజు రీయింబర్స్మెంట్లను విడుదల చేయడంతో పాటు విద్యారంగానికి తగిన ప్రాధాన్యం ఇవ్వాలని డిమాండ్ చేశారు. విద్యార్థుల సమస్యలను వెంటనే పరిష్కరించకపోతే రాష్ట్రవ్యాప్తంగా భారీ స్థాయిలో విద్యార్థి ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు ఈ కార్యక్రమం లో నగర కార్యదర్శి హారిక, అనిల్, ప్రశాంత్ ,లోకేష్ ,జైపాల్ తదితరులు పాల్గొన్నారు



# అంగన్‌వాడీల ఆందోళన ఉధృతం

### డిమాండ్లు నెరవేర్చకుంటే మార్చి 23న కలెక్టరేట్ల ముట్టడి

**ఆర్మూర్, మార్చి 16 (నినాదం)**

తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ తెలంగాణ అంగన్‌వాడీ టీచర్స్ & హెల్పర్స్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో చేపట్టిన 'ఛలో హైదరాబాద్' కార్యక్రమం ఉద్రిక్తంగా మారింది. ఇందిరా పార్క్ వద్ద ధర్నాకు తరలివస్తున్న క్రమంలో సీఐటీయూ జిల్లా అధ్యక్షులు కైరి దేవగంగు, భీంగల్ ఉప అధ్యక్షురాలు అంగరి జ్యోతిలను పోలీసులు అరెస్ట్ చేశారు.ఈ సందర్భంగా యూనియన్ నాయకులు ప్రభుత్వం ముందు పలు కీలక డిమాండ్లను ఉంచారు.అంగన్‌వాడీ టీచర్లు, హెల్పర్లకు కనీస వేతనం రూ. 18,000/– కు పెంచాలి. ఐసిడిఎస్ పటిష్టతకు అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో సరిపడా నిధులు కేటాయించాలి.నూతన విద్యా విధానం ఎన్ ఈ పి 20 20 అమలును వ్యతిరేకిస్తూ అసెంబ్లీలో తీర్మానం చేయాలి, 2026 ఎడ్యుకేషన్ పాలసీని సవరించాలి.ప్రీ–ప్రైమరీ విద్యను అంగన్‌వాడీ కేంద్రాల్లోనే కొనసాగించాలి. ప్రభుత్వ పాఠశాలలతో సమానంగా మార్చి 16 నుండి అంగన్‌వాడీలకు కూడా ఒక పూట బడిని అమలు చేయాలి.మే 1 నుండి 31 వరకు టీచర్లు, హెల్పర్లకు ఎలాంటి ఆటంకం లేకుండా నెల రోజులు సెలవులు ప్రకటించాలి.ప్రస్తుత అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో తమ సమస్యలపై స్పష్టమైన నిర్ణయం తీసుకోకపోతే, మార్చి 23న రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లా కలెక్టరేట్లను ముట్టడిస్తామని యూనియన్ నాయకులు హెచ్చరించారు. అరెస్టులతో ఉద్యమాన్ని ఆపలేరని, ఎమ్మెల్యేలు, మంత్రులకు వినతిపత్రాలు అందజేసి తమ పోరాటాన్ని ఉధృతం చేస్తామని వారు స్పష్టం చేశారు.



# ఇందిరమ్మ గృహప్రవేశాలతో వెల్లివిరుస్తోన్న ఆనందం

**ఆర్మూర్, మార్చి 16 ( నినాదం):**

తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిఆధ్వర్యంలో ఇందిరమ్మ ఇండ్ల సొంతింటి కల సాకారం కావడం ప్రభుత్వం అందించిన రుణాలతో గృహప్రవేశాలు జరుపుకోవడం ఆనందం కలిగిస్తుందని కాంగ్రెస్ నాయకులు ముత్యాల సునీల్ కుమార్ రెడ్డి అన్నారు. సోమవారం రోజున నిజామాబాద్ జిల్లా బాల్కొండ నియోజకవర్గం వేల్పూర్ మండలంలోని మోతే గ్రామంలో పర్జన అనే నిరుపేద మహిళ కుటుంబ సభ్యులు, వేల్పూర్ మండలంలోని అమీనాపూర్ గ్రామానికి చెందిన నిరుపేద కుటుంబమైన ప్రశాంత్ గౌడ్ కుటుంబ సభ్యులు, భీంగల్ మండలంలోని గోన్ గోప్పుల గ్రామంలో ప్రమీల అనే నిరుపేద కుటుంబ సభ్యులు ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశానికి ఆహ్వానించడం, నిరుపేద ఇందిరమ్మ లబ్ధిదారుల గృహప్రవేశానికి వారి కోరిక మేరకు ముఖ్య అతిథిగా వెళ్లి, ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశాలను ప్రారంభించి, ఇందిరమ్మ లబ్ధిదారులతో కలిసి వారి కుటుంబ సభ్యులకు సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటాన్ని బహుకరించి, ఇందిరమ్మ నూతన గృహప్రవేశాల తనకు ఆనందాన్ని కలిగించిందని ఆయన పేర్కొన్నారు. ఈ ఇందిరమ్మ గృహప్రవేశాల కార్యక్రమాలలో ఆయా గ్రామాల ప్రజా ప్రతినిధులు, నాయకులు, ఇందిరమ్మ గృహప్రవేశ లబ్ధిదారులు, తదితరులు, పాల్గొన్నారు.

# నల్లబెల్లిలో గంజాయి స్వాధీనం

### ఇద్దరు యువకులు అదుపులోకి.. 951 గ్రాముల ఎండు గంజాయి, రెండు మొబైల్లు స్వాధీనం

**నల్లబెల్లి, మార్చి 16 (నినాదం);**



వరంగల్ జిల్లా నల్లబెల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో పోలీసులు నిర్వహించిన పెట్రోలింగ్‌లో గంజాయి పట్టుబడింది. శనిగరం క్రాస్ రోడ్డు (ఎన్.హెచ్–635) వద్ద అనుమానాస్పదంగా తిరుగుతున్న ఇద్దరు యువకులను పోలీసులు అదుపులోకి తీసుకుని తనిఖీ చేయగా వారి వద్ద సుమారు 951 గ్రాముల ఎండు గంజాయి లభ్యమైంది. ఎస్ఐ గోవర్ధన్ తెలిపిన వివరాల ప్రకారం..సోమవారం ఉదయం నల్లబెల్లి పోలీసులు సాధారణ పెట్రోలింగ్ నిర్వహిస్తూ శనిగరం క్రాస్ రోడ్డు వద్దకు చేరుకున్నారు. అక్కడ అనుమానాస్పదంగా తిరుగుతున్న ఇద్దరు యువకులను గుర్తించి వారిని ఆపి తనిఖీ చేశారు. వారి వద్ద ఉన్న బ్యాగ్‌ను పరిశీలించగా అందులో గంజాయి ఉన్నట్లు బయటపడింది. వెంటనే వారిని అదుపులోకి తీసుకుని పోలీస్ స్టేషన్‌కు తరలించారు. విచారణలో నిందితులు పేరబోయిన అనుర్వేశ్ యాదవ్ (17), రేబల్లె గ్రామం కక్కెర్ల అభిరామ్ (19), వెంకటాపురం గ్రామం అని పోలీసులు గుర్తించారు. వీరు ఒడిశా ప్రాంతం నుండి గంజాయి కొనుగోలు చేసి స్థానికంగా విక్రయించేందుకు తీసుకువచ్చినట్లు ప్రాథమిక విచారణలో వెల్లడైంది. నిందితుల వద్ద నుంచి గంజాయితో పాటు రెండు మొబైల్ ఫోన్లను కూడా పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ ఘటనపై ఎన్ డి పి ఎస్ చట్టం ప్రకారం కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు నల్లబెల్లి పోలీసులు తెలిపారు.ఇటీవల ప్రాంతంలో మాదకద్రవ్యాల అక్రమ రవాణాను అరికట్టేందుకు పోలీసులు ప్రత్యేక దృష్టి సారించినట్లు అధికారులు పేర్కొన్నారు. అనుమానాస్పద వ్యక్తులు, మాదకద్రవ్యాల విక్రయానికి సంబంధించిన సమాచారం ఉంటే వెంటనే పోలీసులకు తెలియజేయాలని ప్రజలను వారు కోరారు.

# డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో ఒక వ్యక్తికి నాలుగు రోజుల జైలు శిక్ష

### కమ్మర్పల్లి మండల ఎస్సై అనిల్ వెల్లడి

**ఆర్మూర్, మార్చి 16 (నినాదం)**

మద్యం సేవించి వాహనం నడిపి పట్టుబడిన ఒక వ్యక్తికి ఆర్మూర్ న్యాయస్థానం నాలుగు రోజుల జైలు శిక్ష విధించినట్లు నిజామాబాద్ జిల్లా బాల్కొండ నియోజక లోని కమ్మర్‌పల్లి మండల ఎస్సై, జి.అనిల్ రెడ్డి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. కేసు వివరాలు ఈ క్రింది విధంగా ఉన్నాయి. జగిత్యాల జిల్లా మల్లాపూర్ మండలం రాఘవపేట గ్రామానికి చెందిన ఎట్టం మల్లేష్ వృత్తిరీత్యా కూలీ పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. ఇటీవల కమ్మర్‌పల్లి పోలీసుల తనిఖీల్లో మల్లేష్ మద్యం సేవించి వాహనం నడుపుతూ పట్టుబడ్డారు. పోలీసులు అతనిపై కేసు నమోదు చేసి, సోమవారం రోజున ఆర్మూర్ కోర్టులో న్యాయమూర్తి ముందు పరచడం జరిగిందని,నిందితుడిపై మోపబడిన అభియోగాలు రుజువు కావడంతో, ఆర్మూర్ న్యాయమూర్తి అతనికి నాలుగు రోజుల జైలు శిక్ష విధిస్తూ తీర్పు వెల్లడించారు. అనంతరం పోలీసులు నిందితుడిని రిమాండ్ నిమిత్తం జైలుకు తరలించినట్లు ఎస్సై, తెలిపారు. మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల, మీ ప్రాణాలతో పాటు ఇతరుల ప్రాణాలకు కూడా ముప్పు వాటిల్లుతుందని, డ్రంక్ అండ్ డ్రైవ్‌లో పట్టుబడితే కఠిన చట్టపరమైన చర్యలు తప్పవని కమ్మర్పల్లి మండల ఎస్సై,జి. అనిల్ రెడ్డి ఈ సందర్భంగా ఒక ప్రకటనలో హెచ్చరించారు.

మంగళవారం, తెలంగాణ
17 మార్చి 2026

# నినాదం
## తెలంగాణ ప్రాంతీయం
నిఖార్సైన జర్నలిజం

## హైడ్రా కమిషనర్‌ను కలిసిన జర్నలిస్టు కాలనీ అసోసియేషన్ నేతలు వినతి

**లక్ష్మీ గణపతి ఆలయంలో అన్నప్రసాద వితరణకు స్థలం కేటాయించండి**

**కాలనీ అసోసియేషన్ ప్రెసిడెంట్ తన్నీరు శ్రీనివాసరావు**




**కుత్బుల్లాపూర్, మార్చి 16 (నినాదం):** కుత్బుల్లాపూర్ నియోజక వర్గం నిజాంపేట్ జర్నలిస్ట్ కాలనీ అసోసియేషన్ నేతలు సోమవారం హైడ్రా కమిషనర్ రంగనాథ్ (ఐపిఎస్) ను కలిసి నిజాంపేట్ జర్నలిస్టు కాలనీలోని లక్ష్మీ గణపతి ఆలయం వద్ద వేసిన ఫెన్సింగ్ ను తొలగించాలని అభ్యర్థించారు. ఈ సందర్భంగా జర్నలిస్టు కాలనీ అసోసియేషన్ అధ్యక్షుడు తన్నీరు శ్రీనివాస్ సమస్యను వివరిస్తూ జర్నలిస్టు కాలనీ లో గల లక్ష్మీ గణపతి ఆలయంలో నిత్యము పలు ఆధ్యాత్మిక కార్యక్రమాలు కొనసాగుతున్నాయి. ఆలయానికి సంబంధించిన స్థలంలో ఇటీవల హైడ్రాధికారులు ఫెన్సింగ్ వేశారని వివరించారు. ఇదే విషయమై మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కలెక్టర్ కు గతంలోనే ఆలయానికి, అసోసియేషన్ కార్యాలయానికి స్థలం కేటాయించాలంటూ అభ్యర్థనలు కూడా పంపించినట్లు హైడ్రా కమిషనర్ కు వివరించారు. దీంతో నిజాంపేట జర్నలిస్టు కాలనీలోని లక్ష్మీ గణపతి ఆలయానికి ఆనుకుని ఉన్న కొంత భాగం ఫెన్సింగ్ ను తొలగించి తాత్కాలికంగా భక్తుల అన్న ప్రసాద వితరణ కోసం ఉపయోగించుకునేటట్లు బాచుపల్లి రెవెన్యూ అధికారులకు తాను సూచనలు ఇస్తానని హైడ్రా కమిషనర్ రంగనాథ్ హామీ ఇచ్చారు. హైడ్రా కమిషనర్ ను కలిసిన వారిలో వార్త గోవిందరావు, దామెర జగదీశ్వర్ గుప్తా, సిటీ కేబుల్ సత్యనారాయణ, దేవేందర్ గుప్తా, పి మల్లికార్జున్ , కే సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## మణికొండ ఆర్టిఏ కార్యాలయంలో
# మొరాయించిన సర్వర్

**గంటల తరబడి వేచిచూస్తున్న వాహనదారులు**



**రాజేంద్రనగర్, మార్చి 16 (నినాదం):** రంగారెడ్డి జిల్లా మణికొండలోని ఆర్టిఏ ప్రాంతీయ రవాణా కార్యాలయం లో సాంకేతిక సమస్యలు తలెత్తడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. సోమవారం ఉదయం నుంచి సర్వర్ పనిచేయకపోవడంతో కార్యకలాపాలన్నీ పూర్తిగా స్తంభించిపోయాయి. సర్వర్ డౌన్ కావడంతో కార్యాలయానికి వచ్చే పౌరులు తీవ్ర అవస్థలు పడ్డారు. కొత్త లైసెన్స్‌ల జారీ, లెర్నింగ్ లైసెన్స్ పరీక్షలు నిలిచిపోయాయి. కొత్త వాహనాల నమోదు ప్రక్రియ పూర్తిగా ఆగిపోయింది. వాహనాల యాజమాన్య మార్పిడి పనులు పెండింగ్‌లో పడ్డాయి. కార్యాలయంలోనే కాకుండా, బయట నుంచి చేసుకునే ఆన్‌లైన్ స్లాట్ బుకింగ్స్ కూడా పనిచేయడం లేదని వినియోగదారులు వాపోతున్నారు. ప్రజల ఆగ్రహం దూర ప్రాంతాల నుండి సెలవులు పెట్టి మరీ పనుల కోసం వచ్చిన గంటల తరబడి క్యూ లైన్లలో వేచి చూసి నిరాశతో వెనుదిరుగుతున్నారు. "ఉదయం 10 గంటల నుంచి వేచి ఉన్నాం, ఇప్పటివరకు సర్వర్ ఎప్పుడు వస్తుందో అధికారులు స్పష్టత ఇవ్వడం లేదు" అని పలువురు వాహనదారులు తమ అసహనాన్ని వ్యక్తం చేశారు. సాంకేతిక లోపం కారణంగానే ఈ అంతరాయం ఏర్పడిందని, పైస్థాయి అధికారులకు సమాచారం అందించామని సిబ్బంది తెలిపారు. సాధ్యమైనంత త్వరగా సర్వర్‌ను పునరుద్ధరించి, పెండింగ్‌లో ఉన్న పనులను పూర్తి చేస్తామని పేర్కొన్నారు. ప్రభుత్వ యంత్రాంగం స్పందించి ఇలాంటి సాంకేతిక సమస్యలు తలెత్తకుండా శాశ్వత పరిష్కారం చూపాలని ప్రజలు కోరుతున్నారు.

# ప్రొటోకాల్ వివాదం



**అల్వాల్, మార్చి 16 (నినాదం):** అల్వాల్ సర్కిల్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు అధ్యక్షుడు నిమ్మ అశోక్ రెడ్డి ఆధ్వర్యంలో అల్వాల్ ఎమ్మార్వోరాములుకు వినతి పత్రం అందజేశారు. ఎమ్మార్వో కార్యాలయంలో ఇటీవల షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమం జరిగింది. అల్వాల్ ఎమ్మార్వో కార్యాలయంలో ఎమ్మార్వో ఎమ్మెల్యేతో బి ఆర్ఎస్ పార్టీ కార్యకర్తలతో చెక్కులు పంపిణీ నిర్వహించాను. అట్టి కార్యక్రమమునకు కాంగ్రెస్ పార్టీ తరఫున కార్యకర్తలకు గానీ మాజీ కార్పొరేటర్ కూడా పిలవలేదని ఎమ్మార్వోకు వినేతపత్రం అందజేశారు. ఏ బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అశోక్ రెడ్డి పేర్కొన్నారు. ప్రోటోకాల్ ప్రకారం ఎమ్మెల్యేకు మాత్రమే ఉన్నదని ఎమ్మార్వో తెలిపారు.ప్రోటోకాల్ ప్రకారం కార్యాలయంలో సీఎం ఫోటో గాని డిప్యూటీ సీఎంఫోటో గాని ప్రభుత్వానికి సంబంధించినవి ఎలాంటి ఫోటోలు లేవు కావున ఎమ్మార్వో కార్యాలయంలో ఫోటోలు కూడా పెట్టవలెనని బ్యానర్లు ఉపయోగించి సీఎం ఫోటోను ఉంచి చెక్కుల పంపిణీ అన్నారు. ఈ కార్యక్రమంలో సి ఎల్ యాదగిరి, బొబ్బిలి సురేందర్ రెడ్డి, ఉదయ్, కృష్ణ గౌడ్, నాగేశ్వరరావు, సూర్య కిరణ్, శ్రీశైలం యాదవ్, కేబుల్ శేఖర్, సంతోష్ రెడ్డి, మహిళ నాయకురాలు వీనస్ మేరీ, భబిత, తదితరులు పాల్గొన్నారు.

## అనుమానంతో వ్యక్తిపై దాడిచేసిన దుండగులపై కేసునమోదు

**ఐదుగురిని రిమాండ్‌కు తరలింపు, పరారిలో మరొకరు**

**కొడంగల్,మార్చి 16(నినాదం):** బొంరాస్ పేట్ మండల పరిధిలోని దుప్చర్ల గ్రామానికి చెందిన దానాని వెంకటేష్ అదే గ్రామానికి చెందిన మైసని నర్సింలు భార్య తో అక్రమ సంబంధం పెట్టుకున్నాడనే అనుమానం తో ఆదివారం ఉదయం 11గంటల సమయంలో గ్రామంలోని పోచమ్మ గుడి దగ్గర ఉన్న దానాని వెంకటేష్ ను మైసని నర్సింలు తన 5మంది సహచరులు కలిసి గ్రామ శివారులో ఉన్న చిన్న వాగులోకి తీసుకెళ్ళి, కాళ్ళు చేతులు కట్టేసి,కట్టెలు,బెల్టు లతో చితకబాదారు.బలమైన గాయాలైన దానాని వెంకటేష్ బొంరాస్ పేట్ పోలీసులను ఆశ్రయించగా దుండగుల పై కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించినట్లు ఎస్సై బాలవెంకటరమణ తెలిపారు.కేసునమోదైన వారిలో దుప్చర్ల గ్రామానికి చెందిన మైసని నర్సింలు,మైసని వెంకటేష్, కొడంగల్ మండలం, చిన్న నందిగామ గ్రామానికి చెందిన పోలేపల్లి ప్రవీణ్,యాలాల మండలం అచ్చుతాపూర్ గ్రామానికి చెందిన ముంగిమళ్ళ నర్సింలు, తాండూరు మండలం గౌతాపూర్ గ్రామానికి చెందిన మ్యాతరి నర్సింలు ఉన్నట్లు ఎస్సై తెలిపారు.మరోవ్యక్తి మ్యాతరి రాజు పరారిలో ఉన్నట్లు పేర్కొన్నారు.

# మాకూ డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇవ్వాలి

**మహిళలు, వృద్ధులు డిమాండ్**

**సిఐటియు అధ్యక్షురాలు బాలమణి, ఆధ్వర్యంలో**

**రెవెన్యూ ఇన్స్పెక్టర్‌కు వినతిపత్రం అందజేత**







**చేగుంట, మార్చి 16 (నినాదం):** చేగుంట మండలం లోని చేగుంట పట్టణంకు అర్హులైన స్థానిక నీ రుపేదలకు డబులు బెడ్ రూం ఇండ్లు ఇవ్వాలని కోరారు ఈ సందర్భంగా సిఐటియు మెదక్ జిల్లా అధ్యక్షురాలు బాలమణి ఆధ్వర్యంలో తాసిల్దార్ కార్యాలయం ముందు మహిళలతో బిటాయించి డౌన్, డౌన్, నినాదాలతో, ద్వారం ముందు మహిళలు, వృద్ధులు, కూర్చున్నారు. ఎలాంటి పనులు జరగకుండా అధికారులకు అంతరాయం బయటకు లోపలికి రాకుండా భారీ ఎత్తున మహిళలు దారికి అడ్డంగా కూర్చొని మా ఇల్లు మాకు కావాలి నినాదాలు దగ్గరగా చేశారు. తాసిల్దార్ బయటకు రావాలి, న్యాయం చేయాలి, అనే నినాదాలు, ఉద్రేకానికి దారితీసాయి, తాసిల్దార్ లేనందున, వెంటనే ఆర్ ఐ బయటకు వచ్చి వారి సమస్యలను తెలుసుకొని వారం లోపట సమస్యలు తీరుస్తామని హామీ ఇచ్చారు. అదే విధంగా వారి సమస్యలు వినతి పత్రం ద్వారా తెలియపరిచారు. అనంతరం బాధితుల మహిళల తరఫున సిఐటియు జిల్లా అధ్యక్షురాలు బాలమణి ఈ సందర్భంగా మాట్లాడుతూ చేగుంట మండలము మరియు గ్రామ నివాసులము మేము చాలారోజుల నుండి మాకు సొంత ఇల్లులు లేక కిరాయిలు కట్టుకొని నివాసము ఉంటున్నాము. కూలినాలి చేసుకుని, బీడీలు చేసుకొని కిరాయి, ఇంట్లో ఉంటున్నాం అని రెవెన్యూ అధికారి ఆర్ఐ తో ఆవేదన వ్యక్తపరిచారు. మాకు ఎక్కడ, కూడా, ఏమీలేదు. మాకు గత ప్రభుత్వము చేగుంట గ్రామములో 108 డబుల్ బెడ్ రూములు కట్టింది. అని సిఐటియు బలమని అన్నారు పంపిణీ చేస్తాం అని కూడా చెప్పినారు. అవి అట్లా ఆగిపోయినవి. ఇప్పుడు మేము చాలా ఇబ్బందులు పడుతున్నాము. ఈ ఎరిగిన ధరలకు అనుకూలంగా చేగుంట మండలం లో కూడా ఇళ్లు, కిరాయిలు కూడా, విపరీతంగా పెంచినారు. ఒక్క ఇంట్లో ఉండాలంటే ఆరు వేల నుండి ఏడు వేయిలు రూపాయలు, కిరాయి ఉంటుంది. కాబట్టి మాకు ఇక్కడ ఉపాది ఏమీలేదు. కిరాయిలు కట్టుకోలేని పరిస్థితిలో ఉన్నాము. ఇక్కడ చేగుంట మండల ములో డబులు బెడ్ రూములు కట్టి ఉన్నవి. ఇలాంటివి అన్ని విషయాలు ఒత్తిడి తట్టుకోలేక మేము డబుల్ బెడ్ రూములులో ఉంటున్నాము. మహిళలు రెవెన్యూ అధికారి ఆర్ఐతో సమస్యలు మాట్లాడారు. అదేవిధంగా కొన్ని సంవత్సరాల తరబడి ఉండి కూడా కావస్తున్నది. కాబట్టి ఓటరు కార్డుల విదారణ ప్రకారం చేగుంట అర్హులైన స్థానిక నిరుపేదలకు ఇట్టి డబుల్ బెడ్ రూములను కరెంటు, నీటి సౌకర్యము, కలిపించి ఆ డబుల్ బెడ్ రూములు వెంటనే అర్హులయిన వారిని గుర్తించి డబులు బెడ్ రూములు ఇవ్వాలని సిఐటియు ద్వారా డిమాండ్ చేస్తున్నాం అని బాలమని అన్నారు. అనంతరం బీడి కంపెనీలు కూడా సరిగా నడవడం లేదు. పని కూడా చేగుంటలో ఎక్కువగా నడవడం లేదు, కావున మాకు వెంటనే డబులు బెడ్ రూములు పట్టాలు ఇవ్వాలని సిఐటియు బాలమని ఆధ్వర్యంలో మహిళలు డిమాండ్ చేశారు కార్యక్రమంలో దుర్గమ్మ, యాదమ్మ, వెంకటలక్ష్మి, నర్సమ్మ, సంధ్య, జయప్రద, నర్సింలు, తదితరులు మహిళలు వృద్దులు పాల్గొన్నారు.

# గండిపేటలో విషాదం

- **ఈతకు వెళ్లి బావ, బావమరిదితో సహా ముగ్గురు మృతి**



**రాజేంద్రనగర్,మార్చి 16 (నినాదం):** నార్సింగి పోలీస్ స్టేషన్ పరిధిలో సరదాగా ఈతకు వెళ్లిన ముగ్గురు యువకులు గండిపేట సరస్సులో మునిగి ప్రాణాలు కోల్పోయిన ఘటన స్థానికంగా తీవ్ర విషాదాన్ని నింపింది. మృతుల్లో ఒకే కుటుంబానికి చెందిన బావ, బావమరిది ఉండటంతో ఆ కుటుంబంలో తీరని శోకం నెలకొంది.

**ఘటన వివరాలు:**
ఇబ్రహీం బాగ్ ప్రాంతానికి చెందిన దేరంగుల గోవర్ధన్ ప్రసాద్ (26), అతని బావమరిది కార్తీక్ (19) బంధువు వెంకటేష్ (19) ఆదివారం మధ్యాహ్నం సుమారు ఒంటి గంట సమయంలో గండిపేట సరస్సు వద్దకు వెళ్లారు. అయితే రాత్రి దాటినా వారు తిరిగి రాకపోవడంతో ఆందోళన చెందిన గోవర్ధన్ భార్య సుకన్య, నార్సింగి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. సుకన్య ఫిర్యాదు మేరకు సోమవారం తెల్లవారుజామున 1:00 గంటకు పోలీసులు మిస్సింగ్ కేసు నమోదు చేశారు. వెంటనే రంగంలోకి దిగిన పోలీసులు గండిపేట సరస్సు పరిసర ప్రాంతాల్లో గాలింపు చేపట్టారు. ఈ క్రమంలో ముగ్గురి మృతదేహాలు సరస్సులో నీటిపై తేలియాడుతూ కనిపించాయి. పోలీసులు వెంటనే మృతదేహాలను వెలికితీసి, పంచనామా పోలీసుల ప్రాథమిక విచారణ ప్రకారం.. ముగ్గురు యువకులు సరస్సులో స్నానం చేయడానికి నీటిలోకి దిగారు. ఆ సమయంలో లోతు ఎక్కువగా ఉండటంతో ఒకరు నీటిలో మునిగిపోతుండగా, అతనిని కాపాడే ప్రయత్నంలో మిగతా ఇద్దరు కూడా నీటిలో మునిగి ప్రాణాలు కోల్పోయినట్లు తెలుస్తోంది. ప్రమాదవశాత్తు జరిగిన ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నారు. " ఏసిపి.రమణ గౌడ్" మాట్లాడుతూ ఎండాకాలం వచ్చేసింది నీళ్లు ఎక్కడ కనిపిస్తే అక్కడ చల్లదనం కోసం దిగడం స్విమ్మింగ్ వచ్చిన రాకుండా అందులో దుంకేయడం లోతును సరిగా అంచనా వేయకపోవడం వలన ఈ పరిస్థితి వస్తుందని అందరూ వారి వాళ్ళ కంట్రోల్లో ఉండాలన్నారు. మేము గండిపేట దగ్గర పెన్షన్ కూడా వేసాము ఫెన్సింగ్ తీసేసి ఆ సందుగుండా వాటర్లో దూకేయడం అప్పుడు సరదాగా అనిపించింది పూర్తిగా కుటుంబం ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని ఆయన అన్నారు మూసి రివర్ బడ్డు పూర్తిగా వాటితోనే నిండు ఉంటుంది. ఈ సంఘటన చూసిన తర్వాత అయినా వారి కమ్యూనిటీలలో అందరూ వాళ్ల, వల్ల, పిల్లల్ని అలర్ట్ చేసుకోవాలని పోలీసుల తరఫున తెలియజేస్తున్న మన్నారు.

# శాంతి సోదరభావానికి ప్రతీక రంజాన్





- **పేదల సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట**
- **మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు తోటకూర వజ్రేష్ యాదవ్**

**జవహర్‌నగర్, మార్చి 16 (నినాదం):** శాంతి సోదర భావం సౌభ్రాతృత్వానికి ప్రతీక రంజాన్ పర్వదినం అని, సేవా నిరతికి, పరోపకారానికి రంజాన్ మాసం ఉన్నతమైనదని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తోటకూర వజ్రేష్ యాదవ్ పేర్కొన్నారు. మల్కాజ్గిరి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని కీసర సర్కిల్ జవహర్ నగర్ నైస్ గార్డెన్‌లో రాష్ట్ర ప్రభుత్వం తరఫున ముస్లిం సోదరులకు" రంజాన్ తోఫా" పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా అధ్యక్షులు తోటకూర వజ్రేష్ యాదవ్ హాజరై మాట్లాడుతూ, తెలంగాణ ప్రభుత్వం అన్ని మతాలను గౌరవిస్తుందని సర్వ మానవ శ్రేయస్సుయే రంజాన్ పర్వదిన సందేశమని రాష్ట్ర ప్రభుత్వం ముస్లిం సోదరులకు రంజాన్ కానుక గా తోఫా కార్యక్రమం నిర్వహించడం ముదాబావమన్నారు. రంజాన్ పర్వదినం శాంతి సోదర భావానికి సేవాభావానికి ప్రతీక అని ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజల సంక్షేమానికి కట్టుబడి ఉండి సంక్షేమంలో భారతదేశంలోని అన్ని రాష్ట్రాల కంటే ముందు వరుసలో నిలబడడం సంతోషమన్నారు. అనంతరం ముస్లిం సోదర సోదరీమణులకు రంజాన్ కానుకలు అందించారు. ఈ కార్యక్రమంలో జవహర్ నగర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్లెపూల శ్రీకాంత్ యాదవ్, సీనియర్ నాయకులు కల్లేపల్లి సదానంద్, మాజీ సర్పంచ్ శంకర్ గౌడ్, వేణు, సతీష్ గౌడ్, మహమ్మద్ ఫారూఖ్, పాషా మియా, కాలేశా, యూసుఫ్ పఠాన్, ఉమర్, అనంతలక్ష్మి, చింత విజయ, సునీత, రజిత గోపాల్, లత, సునీత, ముస్లిం మత పెద్దలు, మసీదు కమిటీ సభ్యులు, ముస్లిం సోదరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## తిరుపతిలో దోసల మురహరికి ఏ.పి.జె. అబ్దుల్ కలాం జాతీయ అవార్డు

- **బహుజన సాహిత్య అకాడమీ 18వ నేషనల్ కాన్ఫరెన్స్‌లో అబాకస్--వేదిక్ మ్యాథ్స్ ఉపాధ్యాయుడికి ఘన సత్కారం**



**దుబ్బాక మార్చి 16 (నినాదం):** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని తిరుపతి లో మార్చి 15, ఆదివారం జరిగిన బహుజన సాహిత్య అకాడమీ 18వ నేషనల్ కాన్ఫరెన్స్‌లో అబాకస్, వేదిక్ మ్యాథ్స్ ఉపాధ్యాయుడు దోసల మురహరి ఏపీజే అబ్దుల్ కలాం నేషనల్ అవార్డు ప్రదానం చేశారు. ఈ అవార్డును అకాడమీ జాతీయ అధ్యక్షులు నల్ల రాధా కృష్ణ జాతీయ ప్రధాన కార్యదర్శి డా" యు. సుబ్రమనియన్ చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా తిరుపతిలో బహుజన సాహిత్య అకాడమీ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో అవార్డు సర్టిఫికెట్‌ను శాలువాతో నల్ల రాధాకృష్ణ మురహరి నీ ఘనంగా సన్మానం చేశారు. గత రెండున్నర దశాబ్దాలుగా మురహరి అబాకస్ వేదిక్ మ్యాథ్స్ బోధన ద్వారా పేద మధ్యతరగతి విద్యార్థులకు గణితాన్ని సులభంగా నేర్పుతూ విశేష సేవలు అందిస్తున్నారు. ఆయన బోధన వల్ల అనేక మంది విద్యార్థులు లెక్కలపై ఆసక్తి పెంపొందించుకుని మంచి ప్రతిభ కనబరుస్తున్నారని నిర్వాహకులు తెలిపారు. సౌత్ ఇండియా ఆరు రాష్ట్రాలైన తెలంగాణ ఆంధ్రప్రదేశ్ కర్ణాటక కేరళ తమిళనాడు పుదిచర్చి 6 రాష్ట్రాల నుండి సుమారు 600 మంది డెలిగేట్స్ ఈ కాన్ఫరెన్స్ హాజరయ్యారని తెలియజేశారు. ఈ అవార్డుతో నాపై మరింతగా బాధ్యత పెరిగిందని మురారి చెప్పారు. అలాగే నన్ను ఎంపిక చేసిన అవార్డు సెలక్షన్ కమిటీ సభ్యులు కుంభాల రవీందర్ గుర్రాల శ్రీనివాస మురహరి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు





**కుత్బుల్లాపూర్, మార్చి 16 (నినాదం):** కుత్బుల్లాపూర్ నియోజక వర్గం ఎమ్మెల్యే కె.పి వివేకా నంద ఆదేశాలతో జీడిమెట్ల సర్కిల్ 286 డివిజన్ గాయత్రి నగర్ వార్డ్ కార్యాలయం లో ఇందిరా రెడ్డి ఆధ్వర్యంలో అంతర్ జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ పలువురు మహిళలను శాలువాలతో సత్కరించి కేక్ కట్ చేసి అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్ట్ అధికారి ఇంద్రసేన, ఆర్ పి లు మస్కూరి పద్మ, కవిత, కుంట పద్మ, కృష్ణ వేణి, కుంట సిద్ధిరాములు, బచ్చ జ్ఞానేశ్వర్, సన్మాన నేత నరేందర్ రెడ్డి, రాంరెడ్డి, మహిళా సంఘం అధ్యక్షురాలు భారీ ఎత్తున మహిళలు పాల్గొన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకల సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే కె.పి వివేకా నంద మహిళకు భోజన సదుపాయాలు కల్పించారు.

## రైతులు ఆయిల్ ఫామ్ పంట వైపు మొగ్గు చూపాలి

**ప్రభుత్వం 90 శాతం రాయితీ ఇస్తుంది**

**వ్యవసాయ శాఖ అధికారి దేవ్ కుమార్**



**చేగుంట: మార్చి 16 (నినాదం):** సోమవారం జిల్లా వ్యవసాయ అధికారి దేవ్ కుమార్, చేగుంట మండలంలోని పెద్దశివునూర్ గ్రామంలో గల ఆయిల్ పామ్ పంటను, పరిశీలించడం జరిగింది అని అన్నారు. ఈ సందర్భంగా వ్యవసాయ శాఖ అధికారి దేవ్ కుమార్ మాట్లాడుతూ. అధిక సంఖ్యలో రైతులు ఆయిల్ పామ్ పంట వైపు మొగ్గు చూపాలని సూచించారు. ఎందుకంటే ఈ పంటను ఒకసారి నాటినట్లయితే నాలుగవ సంవత్సరం నుండి దిగుబడి వరుసగా దాదాపు 25 సంవత్సరాల వరకు వస్తుందని దేవ్ కుమార్ తెలిపారు. ఈ పంట సాగు చేసుకోవడం ద్వారా కోతుల బెడద, అడవి పందుల బెడద, అకాల వర్షాలు, మరియు ఎటువంటి వాతావరణ పరిస్థితులైన తట్టుకుంది. అని వ్యవసాయ శాఖ అధికారి దేవ్ కుమార్ సూచించారు అదేవిధంగా ఈ పంట సాగు చేసుకోవడానికి ప్రభుత్వం 90% రాయితీ ఇస్తుంది. అనంతరం మొదటి నాలుగు సంవత్సరాలు 4వేల చొప్పున, ఇతర పంటలు సాగు చేసుకోవడానికి పెట్టుబడి కూడా ప్రోత్సాహకంగా ఇస్తుందని దేవ్ కుమార్ తెలిపారు. అనంతరం రైతు సోదరులందరూ ఆయిల్ పామ్ పంటను సాగు చేయడానికి ముందుకు రావాల్సిందిగా సూచించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయశాఖ అధికారి హరిప్రసాద్, పెద్దశివనూర్ గ్రామ సర్పంచ్ ఎర్ర సిద్ధిరాములు, ఉప సర్పంచ్ అన్నం మల్లేష్ , వ్యవసాయ విస్తరణ అధికారి భువనేశ్వరి, మరియు రైతులు, పాల్గొనడం జరిగింది.

# నినాదం
## తెలంగాణ ప్రాంతీయం
నిఖార్సైన జర్నలిజం

మంగళవారం, తెలంగాణ
17 మార్చి 2026


# ఇరాన్‌పై అమెరికా ఇజ్రాయెల్ దురాక్రమ దాడి ఆపాలి

### అమెరికా సామ్రాజ్యవాదం విధానాలు ప్రపంచానికి తీవ్ర విఘాతం: సిపిఐ



**మల్కాజిగిరి, మార్చి 16( నినాదం):** ప్రపంచ శాంతికి జరిగే ఉద్యమంలో ప్రజలు కలిసి రావాలని ఇరాన్ పై అమెరికా ఇజ్రాయిల్ దాడులను వ్యతిరేకించాలని సిపిఐ రాష్ట్ర సమితి పిలుపులో భాగంగా సోమవారం నేరేడ్ మెట్ లోని లేబర్ అడ్డ వద్ద సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు కాసర్ల నాగరాజు అధ్యక్షతన ప్లే కార్డులతో నిరసన కార్యక్రమంను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సిపిఐ సీనియర్ నాయకులు సిహెచ్ దశరథ్ పాల్గొని మాట్లాడుతూ సామ్రాజ్యవాద దురాక్రమనే లక్ష్యంగా ప్రమాదకరంగా అమెరికా దేశ అధ్యక్షులు డోనాల్డ్ ట్రంప్, ఇజ్రాయిల్ దేశ అధ్యక్షులు నేత న్యూహూ జియోనిస్టు కూటమి ఇరాన్ పై దాడి చేయడం అంతర్జాతీయ హక్కుల ఉల్లంఘన అని, తక్షణమే యుద్ధాన్ని ఆపి శాంతి నెలకొల్పాలని సిపిఐ డిమాండ్ చేశారు. ప్రపంచ శాంతి సమానత్వం కోసం యుద్ధం కాకుండా సంభాషణలు రాజదౌత్యం మాత్రమే మార్గమని చరిత్ర ఎన్నో సార్లు నిరూపించిందని అయినప్పటికీ ప్రపంచంలో నీ సామ్రాజ్యవాద శక్తులు అమెరికా ఇజ్రాయిల్ తమ రాజకీయ ఆర్థిక ఆధిపత్యాన్ని పెంచుకునేందుకు మధ్య ప్రాచుర్య దేశాలను యుద్ధ వాతావరణం సృష్టించడం కూడా అదే విధమైన ప్రమాదకర ధోరణికి నిదర్శనం అన్నారు యుద్ధం ఎప్పటికీ సాధారణ ప్రజలకు మేలు చేయదని యుద్ధం వల్ల కార్మికులు, రైతులు, పేద ప్రజలు, మహిళలు, పిల్లలే అత్యంత భయంకరమైన నష్టాన్ని ఎదుర్కొంటున్నారన్నారు ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు రొయ్యల గిరిజా కృష్ణమూర్తి, ఎస్.కె అజీజ్, సయ్యద్ యూసుఫ్, జే వెంకటరమణ, కె రెడ్డప్ప, ఈ మహేష్, కే శ్రీను, ఆర్ సత్తయ్య, కే వెంకటేష్, వి ఆంజనేయులు, పి కరుణాకర్, కే కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## యుద్ధాన్ని నిలిపి గ్యాస్ ధరలను
# అదుపులోకి తీసుకురండి
### సిపిఐ మేడ్చల్ జిల్లా కార్యవర్గ సభ్యులు శంకర్



**జవహర్ నగర్, మార్చి 16 (నినాదం):** ఇరాన్ పై ఇజ్రాయిల్, అమెరికా చేస్తున్న యుద్ధాన్ని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు జోక్యం చేసుకొని తక్షణమే నిలిపివేసి గ్యాస్ ధరలను అదుపులోకి తేవాలని సిపిఐ మేడ్చల్ జిల్లా కార్యవర్గ సభ్యులు తోటపల్లి శంకర్ డిమాండ్ చేశారు. యుద్ధంతో గ్యాస్ ధరలు పెరిగాయని నిరసిస్తూ మల్కాజ్గిరి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని కీసర సర్కిల్ జవహర్ నగర్ అంబేద్కర్ ప్రధాన రహదారిలో సిపిఐ మేడ్చల్ జిల్లా కార్యవర్గ సభ్యులు తోటపల్లి శంకర్ ఆధ్వర్యంలో సోమవారం నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా తోటపల్లి శంకర్ మాట్లాడుతూ యుద్ధంతో నిత్యవసర వస్తువుల ధరలు పెరిగి నిత్యావసర వస్తువుల ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయని, నిత్యవసర వస్తువులు, గ్యాస్, డీజిల్, పెట్రోల్ మార్కెట్లో లభించకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని దుయ్యబట్టారు. యుద్ధం ఇలాగే కొనసాగితే ప్రజల మనుగడ ప్రశ్నార్థకంగా మారుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో నరసింహ, దశరథ, బాబు, జంగయ్య, శ్యామలత, స్వరూప్ నాయక్, వెంకటాచారి, నరసింహ, చిరంజీవి, సంతోష, మల్లికా తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## అన్న ప్రసాద వితరణలో స్ఫూర్తి ప్రదాత
### నందనంపాటి రాము



**కాప్రా, మార్చి 16 ( నినాదం ) :** సమాజంలోని పేదలు, భక్తులకు నిరంతరం అన్నప్రసాద వితరణ కార్యక్రమాలు నిర్వహిస్తూ సేవా భావాన్ని చాటుతున్న కాప్రా సర్కిల్ ఈసీఐఎల్ లోని సోలిస్ ఐ కేర్ సిఎండి, తులసమ్మ చారిటబుల్ ఫౌండేషన్ చైర్మన్ నందనంపాటి రాము నిజమైన సేవా స్ఫూర్తి ప్రదాత అని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, అంబర్‌పేట్ ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్, మాజీ కేంద్ర మంత్రి సముద్రాల వేణుగోపాలచారి అభినందించారు. ఈసీఐఎల్‌లోని సోలిస్ ఐ కేర్ హాస్పిటల్‌లో అన్నదాన సేవా చక్రవర్తి అవార్డు అందుకున్న నందనంపాటి రాము అభినందన సభ జరిగింది. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ నందనంపాటి రాము సమాజంలో సేవా కార్యక్రమాలకు ముందుండి ఆదర్శంగా నిలుస్తున్నారని కొనియాడారు. ఇందులో భాగంగా పాండిచ్చేరిలోని తిరునల్లార్ లోని ప్రసిద్ధ ధర్బరణ్యేశ్వర స్వామి ఆలయంలో ఈ నెల 6, 7, 8 తేదీలలో జరిగిన శని పేర్చి పవిత్ర ఉత్సవాలను నిర్వహించారు. ఈ సందర్భంగా తులసమ్మ చారిటబుల్ ఫౌండేషన్, సోలిస్ హాస్పిటల్ చైర్మన్ నందనపాటి రాము ఆధ్వర్యంలో సుమారు రెండు లక్షల మంది భక్తులకు అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. భక్తులకు సేవ చేయాలనే ఉద్దేశంతో ఐదవ సారి అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని చేపట్టినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఆలయ 27వ పీఠాధిపతి మహా సన్నిధానం శ్రీ లా శ్రీ కైలై మాసిలామణి దేశిక జ్ఞాన సంబంధ పరమాచార్య స్వామిగళ్ చేతుల మీదుగా నందనంపాటి రాముకు అన్నదాన సేవా చక్రవర్తి అవార్డు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ పేదలు, అవసరమైన వారికి అన్నప్రసాద వితరణ చేయడం ద్వారా ఆయన మానవతా విలువలను చాటుతున్నారని పేర్కొన్నారు. సమాజ సేవలో ఆయన చేస్తున్న కృషికి ఎన్ని అవార్డులు ఇచ్చినా తక్కువేనని వారు అన్నారు. అలాగే భక్తి భావంతో, సమాజం పట్ల బాధ్యతతో నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాలు మరెందరికో స్ఫూర్తిగా నిలుస్తాయని తెలిపారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి సేవా కార్యక్రమాలను మరింత విస్తృతంగా కొనసాగించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కాప్రా మాజీ కార్పొరేటర్ కొత్త రామారావు, సోలిస్ ఐ కేర్ సిబ్బంది విజయేందర్ రెడ్డి, మహేష్, విజయలక్ష్మి, భాస్కర్, గజేందర్, మోహన్, నీరజ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వం తరపున ఇఫ్తార్ విందు
### పాల్గొన్న శాసనసభ్యులు కాలే యాదయ్య



**చేవెళ్ల, మార్చి 16 (నినాదం):** చేవెళ్ల మున్సిపాలిటీ పరిధిలోని అట్లాస్ ఫంక్షన్ హాల్‌లో ప్రభుత్వం తరపున ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందు కార్యక్రమంలో శాసనసభ్యులు కాలే యాదయ్య పాల్గొన్నారు. అనంతరం,ముస్లిం సోదరులకు రంజన్ కిట్టులను పంపిణీ చేసి, శుభాకాంక్షలు తెలియజేశారు..ఈ సందర్భంగా ముస్లిం మైనార్టీ సోదరులతో కలిసి ఇఫ్తార్ ప్రార్థనల్లో పాల్గొని, వారికి రంజాన్ మాసం శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పి ఎస్ ఎస్ చైర్మన్, దేవర వెంకటరెడ్డి,మ్యాడి మ్యాల పిఎస్సెచ్ చైర్మన్ గోనె ప్రతాపరెడ్డి, మాజీ డిసిసి ఉపాధ్యక్షులు ఆగి రెడ్డి, మాజీ ఎంపీటీసీ రవీందర్ రెడ్డి మున్సిపల్ పట్టణ అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్,ప్రజా ప్రతినిధులు, ముస్లిం మత పెద్దలు, పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు స్థానికులు పాల్గొన్నారు.

## ఆలూర్ పీహెచ్‌సీలో ఆరోగ్య శిబిరం



**చేవెళ్ల, మార్చి 16 (నినాదం):** ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ఈ రోజు చేవెళ్ల మండల పరిధి ఆలూర్ గ్రామంలోని పీహెచ్‌సీ లో జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో ప్రత్యేక ఆరోగ్య శిబిరం నిర్వహించారు. గ్రామ ప్రజలకు పలు రకాల వైద్య పరీక్షలు చేసి ఉచితంగా మందులు అందజేశారు. కార్యక్రమంలో చేవెళ్ల మున్సిపల్ చైర్‌పర్సన్ దేవర సమతా వెంకట్ రెడ్డి, కౌన్సిలర్ బండారు శైలజా ఆగిరెడ్డి, సర్పంచ్ భాగ్యమ్మ శేఖర్ గౌడ్ పాల్గొన్నారు.

# ప్రభుత్వ హెచ్చరిక బోర్డులు తొలగిస్తే కఠిన చర్యలు





**చేవెళ్ల, మార్చి 16 (నినాదం):** ప్రభుత్వ హెచ్చరిక బోర్డులను తొలగిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని సీఐ భూపాల్ శ్రీధర్ తెలిపారు. చేవెళ్ల మున్సిపల్ పట్టణ కేంద్రంలోని శ్రీ బాలాజీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం చేవెళ్ల యొక్క భూమి మల్కాపూర్ గ్రామంలో కలదు.వాటి భూమి సర్వే నెం 10,29, 31, 33,127,140,141,230 శ్రీ 238 273 శ్రీ 275 366 మొత్తం 77-30 గుంటలు గౌరవ హై కోర్టు తీర్పు ఫ్లో చీ 9786/2007 తేదీ 23-12-2025 ప్రకారం, శ్రీయుత ఉప కమిషనర్ దేవాదాయ శాఖ హైదరాబాద్ గారి ఉత్తర్వు ప్రకారం, సోమవారం తేదీ 16-03-2026 శ్రీయుత సహాయ కమిషనర్ దేవాదాయ శాఖ రంగారెడ్డి జిల్లా ఏ చంద్రశేఖర్, ఆధ్వర్యంలో పర్యవేక్షించారు.. హైకోర్టు తీర్పు ఉత్తర్వుల ప్రకారం దేవదయ శాఖ భూములను, ప్రభుత్వ హెచ్చరిక బోర్డులను తొలగిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో దేవాలయం ఈ ఓ టి నరేందర్ పరిశీలకులు మోహన్ రెడ్డి వివిధ దేవాలయాల కార్యనిర్వహణ అధికారులు దేవాలయం ధర్మకర్తలు, దేవుని వామన చార్యులు, పూజారి అనంత చార్యులు పూజారి శ్రీపాదు,చేవెళ్ల సీఐ శ్రీధర్ భూపాల్ స్థానిక ఎస్ ఐ పోలీస్ సిబ్బంది చేవెళ్ళ రెవెన్యూ ఇన్స్పెక్టర్ డి ఐ సిబ్బంది పాల్గొన్నారు.

# గ్యారంటీలు వెంటనే అమలు చేయాలి

- ధర్మపురిలో బీజేపీ డిమాండ్



**ధర్మపురి మార్చి 16( నినాదం):** కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన ఆరు గ్యారంటీలను తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ బీజేపీ నాయకులు ధర్మపురిలో నిరసన వ్యక్తం చేశారు. రాష్ట్ర పార్టీ పిలుపుమేరకు బీజేపీ ధర్మపురి పట్టణ, మండల శాఖల ఆధ్వర్యంలో సోమవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయం ఎదుట ఆందోళన నిర్వహించి డిప్యూటీ తహసీల్దార్ తిరుపతి నాయక్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా బీజేపీ మండల అధ్యక్షుడు కుమ్మరి తిరుపతి, పట్టణ అధ్యక్షుడు గాజు భాస్కర్, జిల్లా ప్రధాన కార్యదర్శి పిల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన ఆరు గ్యారంటీలు అమలు విషయంలో విఫలమైందని విమర్శించారు. మహిళలకు ప్రతి నెల రూ.2500 ఆర్థిక సహాయం, రూ.500కే గ్యాస్ సిలిండర్, రైతు భరోసా వంటి పథకాల అమలులో ప్రభుత్వం మాట తప్పిందని ఆరోపించారు. ఎన్నికల సమయంలో రైతులకు రూ.15 వేల రైతు భరోసా ఇస్తామని చెప్పి రూ.12 వేలకే పరిమితం చేసి రైతాంగాన్ని మోసం చేశారని పేర్కొన్నారు. అలాగే యువ వికాస్ పథకం, విద్యా భరోసా కార్డు, అంతర్జాతీయ పాఠశాలల ఏర్పాటు వంటి హామీల అమలులో కూడా స్పష్టత లేదన్నారు. పెన్షన్లను రూ.4000కు పెంచుతామని చెప్పి అమలు చేయలేదని విమర్శించారు. ఇందిరమ్మ ఇండ్లు, ఇంటి స్థలం ఉన్నవారికి రూ.5 లక్షల ఆర్థిక సహాయం, తెలంగాణ ఉద్యమకారులకు 250 చదరపు గజాల ఇంటి స్థలం వంటి హామీలు కూడా అమలు కాలేదన్నారు. గృహజ్యోతి పథకం కింద 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందించే పథకాన్ని కూడా పూర్తిస్థాయిలో అమలు చేయలేదని ఆరోపించారు. ఆరు గ్యారంటీలను పూర్తిగా అమలు చేసే వరకు ప్రజల తరపున బీజేపీ పోరాటం కొనసాగిస్తుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి బెజ్జారపు లవన్ కుమార్, పట్టణ, మండల ప్రధాన కార్యదర్శులు కామేర ప్రభాకర్, తిరుమందాసు సత్యనారాయణ, సంగి మాధవ్, కోడుగంటి కిరణ్, అప్పం శ్రీనివాస్, శ్యామ్‌రావు నాగులు, యువమోర్చా నాయకులు మండలోజు సూరజ్, మైదం రాజ్, సోమిశెట్టి శివసాయి, సోషల్ మీడియా ఇన్‌చార్జ్ కాసెట్టి హరీష్, పులిశెట్టి మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలి

- బిజెపి ఆధ్వర్యంలో తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేత



**జమ్మికుంట, మార్చి 16 (నినాదం):** భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో సోమవారం తెలంగాణ లో కాంగ్రెస్ ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా మండల కేంద్రంలో బిజెపి మండలాధ్యక్షుడు బైరెడ్డి వెంకటరమణారెడ్డి బిజెపి ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించి మండల తాసిల్దార్ కార్యాలయంలో వినతి పత్రం సమర్పించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ వైఫల్యాల విషయాలను తెలియపరుస్తూ ప్రభుత్వం నిరుద్యోగులకు యువతి యువకులకు హామీలను విస్మరించడం జరిగిందని అర్హులైన ఇల్లు లేని పేదలకు ఇల్లు మంజూరు చేయాలని వితంతు వృద్ధులకు పింఛన్లు రైతులకు రైతు భరోసా సన్నవడ్లకు బోనస్ సకాలంలో చెల్లించాలని రుణమాఫీ సంపూర్ణంగా నిర్వహించాలని ప్రభుత్వం ప్రకటించిన కళ్యాణ లక్ష్మి షాది ముబారక్ లకు 1,00,116/- లతో పాటు తులం బంగారం ఇవ్వాలని అర్హులైన మహిళలకు మహాలక్ష్మి పథకం ద్వారా నెలకు 2500/- చెల్లించాలని పత్రికా ముఖంగా ప్రభుత్వానికి తెలియపరుస్తున్నామని అన్నారు. ఇకనైనా తెలంగాణ ప్రభుత్వం చొరవ తీసుకొని నిరుద్యోగులకు యువతి యువకుల సమస్యలను వితంతు వృద్ధులకు పెన్షన్లను నిరుపేద ఇల్లు లేని వారికి ఇండ్లను మహిళా సమస్యలను రైతాంగ సమస్యలను వెంటనే పరిష్కరించాలని బిజెపి ఇల్లందకుంట మండల శాఖ పక్షాన కోరుతున్నామన్నారు.ఈ కార్యక్రమం లో ఇల్లందకుంట మండల అధ్యక్షులు బైరెడ్డి రమణారెడ్డి,జిల్లా కౌన్సిల్ సభ్యులు గుత్తికొండ రాంబాబు,ఉప్పుల రమేష్, కొత్త శ్రీనివాస్,ఇంగ్లే ప్రభాకర్,బొమ్మాడి శ్రీధర్ రెడ్డి,తాళ్ల పాపిరెడ్డి, రేణుకుంట్ల కుమార్, మురహరి గోపాల్,ఉప్పు దుర్గయ్య,సామ కర్ణాకర్ రెడ్డి, తుపాకుల సతీష్, పిట్టల రాజు, పలకల కిషన్ రెడ్డి, చిట్ల శ్రీనివాస్, చింతల ఐలయ్య, గుత్తికొండ పవన్,నాగపూరి వంశీ, మాదాసు మొగిలి, ఎలావేణి శ్రీధర్, రాంబాబు,శివకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# తెలుగు స్వాభిమానానికి ప్రతీక అమరజీవి పొట్టి శ్రీరాములు

- కొత్తగూడెం ఆర్యవైశ్య అన్నదాన సత్రంలో ఘనంగా 125వ జయంతి వేడుకలు



**కొత్తగూడెం, మార్చి16(నినాదం):** తెలుగు ప్రజల ఆత్మగౌరవం, స్వాభిమానానికి ప్రతీకగా నిలిచిన అమరజీవి పొట్టి శ్రీరాములు 125వ జయంతి సందర్భంగా కొత్తగూడెం పట్టణంలో ఘనంగా నివాళులు అర్పించారు. కొత్తగూడెం పట్టణ ఆర్యవైశ్య మహాసభ కమిటీ అధ్యక్షులు దారా నగేష్ ఆధ్వర్యంలో ఆర్యవైశ్య అన్నదాన సత్రంలో సోమవారం నిర్వహించిన కార్యక్రమంలో పలువురు ప్రముఖులు, స్థానిక నాయకులు, సామాజిక కార్యకర్తలు పాల్గొని పొట్టి శ్రీరాములు సేవలను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. అనంతరం జరిగిన సభలో పలువురు మాట్లాడారు. తెలుగు ప్రజల ప్రత్యేక రాష్ట్రం సాధించాలనే లక్ష్యంతో పొట్టి శ్రీరాములు చేసిన అమర దీక్ష దేశ చరిత్రలో ఒక మహత్తర ఘట్టమని వారు పేర్కొన్నారు. ఆయన త్యాగం ఫలితంగానే తెలుగు ప్రజలకు ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిందని గుర్తుచేశారు. తన వ్యక్తిగత జీవితాన్ని పక్కనపెట్టి ప్రజల హక్కుల కోసం పోరాడిన మహనీయుడిగా పొట్టి శ్రీరాములు ఎప్పటికీ చిరస్మరణీయులుగా నిలిచిపోతారని కొనియాడారు. తెలుగు భాష, సంస్కృతి, సంప్రదాయాల పరిరక్షణ కోసం ఆయన చేసిన పోరాటం తరతరాలకు స్ఫూర్తిగా నిలుస్తుందని నాయకులు అన్నారు. సమాజంలో న్యాయం, సమానత్వం నెలకొల్పేందుకు ఆయన చూపిన మార్గం యువతకు ఆదర్శమని పేర్కొన్నారు. యువత మహనీయుల జీవితాలను తెలుసుకొని వారి త్యాగస్ఫూర్తిని ఆదర్శంగా తీసుకుని సమాజ సేవలో ముందుండాలని పిలుపునిచ్చారు. ఇటువంటి మహనీయుల జయంతులను ఘనంగా నిర్వహించడం ద్వారా వారి సేవలను కొత్త తరాలకు పరిచయం చేయడం సమాజంలోని ప్రతి ఒక్కరి బాధ్యత అని కార్యక్రమంలో పాల్గొన్న వారు అభిప్రాయపడ్డారు. పొట్టి శ్రీరాములు చేసిన త్యాగం తెలుగు చరిత్రలో స్వర్ణాక్షరాలతో లిఖించబడిందని, ఆయన ఆత్మగౌరవ పోరాటం ప్రజల్లో దేశభక్తి భావాన్ని పెంపొందించిందని అన్నారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం పట్టణ కార్పొరేటర్ కంభంపాటి దుర్గాప్రసాద్, కొదుమూరి సురేష్, డైమండ్ రావు, పల్లపోతు శ్రీనివాస్, దివ్య ట్రెండ్ రమణ, ఉప్పల శ్రీనివాస్, కొదుమూరి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమం గౌరవప్రదంగా, భక్తి భావంతో నిర్వహించగా చివరగా పొట్టి శ్రీరాములు ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలని ప్రతిజ్ఞ చేశారు.

## వాణిజ్య కేంద్రాలను తనిఖీచేసిన సివిల్ సప్లై అధికారులు
### 14 హోటల్స్‌లో 18 డొమెస్టిక్ సిలిండర్లు స్వాధీనం..
### హోటల్స్‌లో డొమెస్టిక్ సిలిండర్లు వాడితే చర్యలు తీసుకుంటాం



**జమ్మికుంట, మార్చి 16 (నినాదం):** కరీంనగర్ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జమ్మికుంట పట్టణంలోని పలు హోటల్స్ వాణిజ్య సముదాయాలపై సివిల్ సప్లై అధికారులు మెరుపు దాడులు నిర్వహించారు. చాలా హోటల్స్ వాణిజ్య సముదాయాలలో కమర్షియల్ సిలిండర్స్ కాకుండా డొమెస్టిక్ సిలిండర్స్ వాడుతున్నారని ఇది చట్ట వ్యతిరేకమని అధికారులు తెలిపారు. 14 హోటల్స్ లో 18 డొమెస్టిక్ గ్యాస్ సిలిండర్లను స్వాధీనం చేసుకున్నామని వాటిని స్థానిక ఎల్పిజి గోడౌన్ కు తరలించామని వారు పేర్కొన్నారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ, వాణిజ్య సముదాయాలలో కమర్షియల్ సిలిండర్లు మాత్రమే వాడాలని డొమెస్టిక్ సిలిండర్లు వాడితే కఠిన చర్యలు తీసుకుంటామని వారు హెచ్చరించారు.

## వైకుంఠ ధామం కోసం మూడో వార్డులో స్థల పరిశీలన



**జమ్మికుంట, మార్చి 16 (నినాదం):** జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని మూడవ వార్డులో వైకుంఠధామం కోసం స్థలాన్ని పరిశీలించిన మున్సిపల్ చైర్మన్ ప్రశాంత్ కుమార్. సోమవారం స్థానిక కౌన్సిలర్ కొలకాని రాజమణి రాజు ఆధ్వర్యంలో చైర్మన్ ప్రశాంత్ కుమార్ స్మశాన వాటిక కొరకు స్థలాన్ని పరిశీలించారు. రోజు రోజుకు పట్టణంలో జనాభా విస్తరణ పెరుగుతుందని ఎవరైనా మరణిస్తే దహన సంస్కారాలు చేయడం ఇబ్బందికరంగా మారుతుందని వార్డు ప్రజలు తెలపడంతో ఆ పరిసర ప్రాంతంలో ఉన్న స్థలాలను మున్సిపల్ చైర్మన్ పరిశీలించారు. త్వరలోనే ఆ సమస్యకు పరిష్కారం చూపుతామని పట్టణ ప్రజల సంక్షేమమే మాకు ముఖ్యమని అభివృద్ధి విషయంలో ఎట్టి పరిస్థితుల్లో రాజీ పడబోమని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది మేడిపల్లి మొగిలి తోపాటు పలువురు కాలనీవాసులు ఉన్నారు.

## రాంనగర్‌లో గ్రామపంచాయతీ
# కార్మికులకు సన్మానం



**భీమదేవరపల్లి, మార్చి 16 (నినాదం):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక (99) రోజుల కార్యక్రమంలో భాగంగా సోమవారం భీమదేవరపల్లి మండలం రాంనగర్ గ్రామపంచాయతీ కార్యాలయంలో గ్రామపంచాయతీ కార్మికులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ దప్పు శ్రీనివాస్ కార్మికులను షాలువాలతో సత్కరించి అభినందించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామ అభివృద్ధిలో గ్రామపంచాయతీ సిబ్బంది పాత్ర ఎంతో ముఖ్యమని తెలిపారు. ఉదయం నుండి రాత్రి వరకు చెత్త సేకరణ, డ్రైనేజీల శుభ్రత, తాగునీటి సరఫరా వంటి పనుల్లో నిరంతరం కృషి చేస్తూ గ్రామ పరిశుభ్రతకు సేవలు అందిస్తున్న కార్మికుల సేవలు అభినందనీయమని అన్నారు. గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు కష్టపడుతున్న సిబ్బందిని గుర్తించి సన్మానించడం ఆనందంగా ఉందని తెలిపారు. భవిష్యత్తులో కూడా గ్రామ అభివృద్ధి కార్యక్రమాల్లో అందరూ కలిసి పనిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి తుమ్మ సందీప్ ,ఉప సర్పంచ్ భూక్య తిరుపతి, వార్డ్ సభ్యులు, నూనె తిరుమల రవీందర్, ఎలుకపల్లి స్వరూప, పార్నంది ఆంజనేయులు, మిట్టపల్లి అపర్ణ రాకేష్, సయ్యద్ గోరె, భూక్య రవి, కళ్యాణి కాంగ్రెస్ సమన్వయ కమిటీ సభ్యులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

